


## నేడు కోదాడ, హుజూర్‌గర్ నియోజకవర్గాల్లో మంత్రుల పర్యటన

2లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 06, డిసెంబర్ 2024 | 16 పేజీలు






# ఇక ఆహార భద్రతా కమిటీలు

## ఫుడ్ పాయిజన్ సంఘటనలతో కమిటీల ఏర్పాటుకు నిర్ణయం

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) :** రాష్ట్రంలో పలు ప్రభుత్వ పాఠశాలలతో పాటు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు వెలుగు చూస్తున్న సంగతి తెలిసిందే. ఫుడ్ పాయిజన్ తో ముక్కు పచ్చలారని విద్యార్థులు ఆసుపత్రులలో చేరుతున్నారు. అనారోగ్యానికి గురవుతున్నారు. గురుకుల పాఠశాలలతో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్స్ లలో సంఘటనలు చోటు చేసుకోవడం తో ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కూ డా చేపట్టారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శ లు గుప్పిచ్చాయి. గురుకులాల నిర్వహణలో ప్రభుత్వము విఫలమైందని ఫుడ్ పాయిజన్ సంఘ టనలు చోటు చేసుకున్నప్పటికీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వము ఆయా జిల్లాల కలెక్టర్లకు కఠినమైన ఆదేశాలను జారీ చేసింది.

గురుకులాల తో పాటు అన్ని పాఠశాలలను తనిఖీ చేయాలని భోజనాలను పరిశీలించాలని, పరిశుభ్రత విషయంలో పరిస్థితిని సమీక్షించి నివేదికలను పంపాలని ఆదేశించింది. కమిటీలను కూడా ఏర్పాటు చేసింది. సదరు కమిటీలు గురుకుల పాఠశాలలతో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్స్ ను సందర్శించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. టిఆర్ఎస్ అధిష్టానం కూడా ఐదుగురు సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేసి రెసిడెన్షియల్ పాఠశాలలను తనిఖీ చేయాలని లోపాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి

2లో..

**ముగ్గురి సభ్యులతో కమిటీలు**

**పకడ్బందీగా అమలు చేస్తామంటున్న అధికారులు**

## లక్ష మందితో సీఎం బహిరంగ సభ



2లో...

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త డిసెంబర్ 5**

ప్రజా ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7 తో సంవత్సరం నిండుతున్న సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కన "రాజీవ్ ప్రాంగణం" లో లక్ష మందితో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు,

## తూకం ... డీలర్లకు శఠగోపం

-బస్తాను తూకం వేయకుండానే నేరుగా ఎగుమతి

-తెలిసి పట్టించుకోని అధికారులు

-తరుగు బియ్యం చేరేదెవరికో

-నిగ్గు తేల్చాల్సింది సివిల్‌సప్లై శాఖనే..



2లో..



**భువనగిరి, ప్రభాతవార్త :**

పౌరసరఫరాల గోదాముల్లో బియ్యం తూకం తప్పుతుంది. జిల్లాలోని కొన్ని ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి గంపగుత్తగా రేషన్‌దుకాణాలకు

## ఆదర్శపాఠశాలలో ఫుడ్ పాయిజన్.. కలకలం



**పీపపల్లి ఘటన మరువక ముందే దేవరకొండలో మరో ఘటన**

**దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 05:** దేవరకొండ నియోజకవర్గం పరిధిలో పీపపల్లి ఆదర్శ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన మరువక ముందే



2లో..

- మధ్యాహ్నం భోజనం చేసిన విద్యార్థులు అస్వస్థతకు గురి
- కలుషిత ఆహారం తిని ఐదుగురు విద్యార్థులకు వాంతులు, తలనొప్పి, కడుపునొప్పి
- అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది
- విద్యార్థులను అంబులెన్స్ లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- భయందోళనలో విద్యార్థులు
- విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం



# ఇక ఆహార భద్రతా కమిటీలు

## (మొదటి పేజీ తరువాయి..)

తీసుకురావడంతో పాటు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. పరిస్థితులు చేయి దాటి పోకుండా ఉండేందుకు ప్రభుత్వము మరో అడుగు ముందుకు వేసి పాఠశాలల్లో ఆహార భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. దీంతో జిల్లా స్థాయిలో విద్యాశాఖ అధికారులు కమిటీలను ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు. పకడ్బందీగా కమిటీలను నియమించి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలాంటి ఫుడ్ పాయి జన్ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రణాళిక బద్ధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వసతి గృహాలలో కూడా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. నాసిరకం భోజనానికి చెక్ పెట్టేందుకు విద్యాశాఖ కంకణం కట్టుకుంది. నాణ్యమైన ఆహారం అందించేందుకు ఉపాధ్యాయులతో ఆహార భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని అన్ని పాఠశాలల్లో ముగ్గురితో ఆహార భద్రత కమిటీలు ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ కమిటీల్లో ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్ గా, ఇద్దరూ సీనియర్ ఉపాధ్యాయులు సభ్యులుగా ఉంటారు. నిత్యం వీరు విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే మధ్యాహ్నం భోజనం పై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుంది. ఎక్కడ కూడా ఇబ్బందులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనానికి ఉపయోగించే నిత్యవసర సరుకులను ప్రతిరోజు పరిశీలించాలి. కూరగాయలు కూడా నాణ్యతగా ఉండేలా చూడాలి. కమిటీ సభ్యులు చేయాల్సిన పనులను ఉన్నత అధికారులు జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు విద్యాశాఖ జిల్లా స్థాయి అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉత్తర్వులు జారీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ ఏజెన్సీల సభ్యులు గృహాల వద్ద భోజనాలను తయారుచేసి పాఠశాలలకు తీసుకురావద్దు. పాఠశాలల్లోనే మధ్యాహ్న భోజనాన్ని తయారు చేసేలా కమిటీ సభ్యులు చూడాల్సి ఉంటుంది. ఈ విషయంలో కమిటీ సభ్యులు కఠినంగా వ్యవహరించక తప్పదు. పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారీకి వంట గదులు లేవు. కొన్ని పాఠశాలల్లో వంట గదులు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో భోజన నిర్వహణ కమిటీ సభ్యులు పాఠశాలల ఆవరణలోనే భోజనాన్ని తయారు చేస్తున్నారు. ఈ నేపద్యంలో వంట తయారు చేసే ప్రదేశము శుభ్రంగా ఉండేలా కమిటీ సభ్యులు పరిశీలించాల్సి ఉంటుంది. ప్రతి రోజు భోజనము తయారు చేసే సమయంలో ఫోటోలు తీసి ఉన్నత అధికారులకు పంపాలి. విద్యాశాఖ యాప్ లోనూ అప్లోడ్ చేయాలి. అంతేకాకుండా కమిటీ సభ్యులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి. రుచిగా ఉందా లేదా తెలపాలి. రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం తయారు చేయగానే ముందుగా కమిటీ సభ్యులు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించాలి. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏమాత్రం ఫుడ్ పాయిజన్ అయినా కమిటీ సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. అందుకే కమిటీ సభ్యులు ముందుగా భోజనం తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించేలా చూడాలి. నాణ్యమైన ఆహారము అందించకపోయినా కమిటీ సభ్యులే బాధ్యత వహించాల్సి ఉంది. సూర్యాపేట జిల్లాలో 950 ప్రభుత్వ పాఠశాల లు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాల లు 22 ఉన్నాయి. 9 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. 23 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో వేల సంఖ్యలో విద్యార్థులు ఉన్నారు. వీరంతా పాఠశాలల్లో తయారుచేసిన భోజనాన్ని తింటున్నారు. సరఫరా చేసే సరుకుల్లో, కూరగాయల్లో నాణ్యత లేకపోతే కమిటీ సభ్యులు వాటిని వెంటనే తిరిగి వెనక్కి పంపాల్సి ఉంటుంది. అంతేకాకుండా ప్రతిరోజు స్టోర్ రూమ్, కిచెన్ లను తనిఖీ చేయాలి. పరిశుభ్రత ఉండేలా చూడాలి. విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు జరిగేలా చూడాలి. ఆహార భద్రత కమిటీలు నిర్వహించాల్సిన బాధ్యతలు విధులను విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. భోజనము రుచికరంగా ఉండడంతో పాటు నాణ్యత పాటించాలి. వీటిల్లో ఏమాత్రం తేడా వచ్చిన కమిటీ సభ్యులు బాధ్యత వహించాలి. ముఖ్యంగా ఫుడ్ పాయిజన్ కాకుండా మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. ఇది ఇలా ఉండగా నల్లగొండ జిల్లా పెద్ద అడి శర్ల పల్లి మండలం దుగ్యాల గ్రామంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల వసతి గృహంలో రెండు రోజుల క్రితం ఐదుగురు ఇంటర్ విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఉదయం టిఫిన్ చేసిన తర్వాత అస్వస్థతకు గురి కావడంతో సిబ్బంది వెంటనే దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స చేయించారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాఠశాల వసతి గృహాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఆసుపత్రికి వెళ్లి మెరుగైన వైద్యం విద్యార్థులకు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అక్కడక్కడ ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చేసుకోవడంతో ప్రభుత్వము, విద్యాశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే ఆహార భద్రత కమిటీలను ఏర్పాటు చేసి పకడ్బందీ అమలుకు చర్యలు తీసుకుంటున్నారు.

# లక్ష మందితో సీఎం బహిరంగ సభ

## (మొదటి పేజీ తరువాయి..)

సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం వస్తున్న దృష్ట్యా గురువారం అయన ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నూతన వైద్య కళాశాల వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందుగా సుమారు 1000 కోట్ల రూపాయలతో చేపట్టిన బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ప్రారంభిస్తారని తెలిపారు. 2008 లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉదయ సముద్రం ప్రాజెక్టు కింద బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ మంజూరు కాగా, 80 పనులు పూర్తయ్యాయని, అయితే గత ప్రభుత్వ హయాంలో పనులు పూర్తి చేయలేదని ,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూటికి నూరు శాతం పనులను పూర్తిచేశామని తెలిపారు.బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని ,దీని ద్వారా గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని, నార్కెట్ పల్లి వంటి ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉన్న మండలానికి బ్రాహ్మణ వెల్లేముల ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఎస్ ఎల్ బి సి కి సైతం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకించి రాష్ట్ర ముఖ్యమంత్రి 4540 కోట్ల రూపాయలు పెంచి మంజూరి ఇవ్వడం జరిగిందని, అమెరికా నుండి బోర్ మిషన్ కు సంబంధించి బేరింగ్ మంజూరు చేయించడం జరిగిందని, 4000 నుండి 6000 క్యూసెక్కుల నీటితో నాలుగు లక్షల ఎకరాలకు ఎస్ఎల్బీసీ ద్వారా సాగునీరు వస్తుందని తెలిపారు. నల్గొండ జిల్లాకు శాశ్వత పరిష్కారం కానున్నదని, శ్రీశైలం డెడ్ స్టోరేజ్ ద్వారా సాగునీటిని తీసుకోవచ్చని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో యూనిట్ 2 ఎనర్జైజేషన్ ప్రారంభం తర్వాత నల్గొండ జిల్లా కేంద్రంలో ఎస్ ఎల్ బి సి గంధం వారి గూడెం వద్ద 275 కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల ను ప్రారంభిస్తారని ,అంతేగాక అక్కడే 40 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అంతే కాక నల్గొండ జిల్లా కేంద్రంలో సెట్విన్ ద్వారా మహిళలకుద్దేశించిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్నీ ప్రారంభిస్తారని, లైబ్రరీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, కంగల్, తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలు మంజూరయ్యాయని, వాటికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అలాగే నార్కెట్పల్లి, దామరచర్ల మండలాలకు డిసెంబర్ 9 తర్వాత జూనియర్ కళాశాలలు మంజూరు చేస్తూ జీఓ రానుందని మంత్రి వెల్లడించారు.

పదికోట్ల రూపాయలతో ఎల్లారెడ్డిగూడెం వద్ద టూరిజం ద్వారా హరిత హోటల్ నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 500 రూపాయలకే ఎల్పీజీ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కింద 3600 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, రుణమాఫీ కింద 25 వేల కోట్ల రైతుల రుణాలు మాఫీ చేశామని, సంక్రాంతి తర్వాత రైతు భరోసాను ముఖ్యమంత్రి ప్రకటించనున్నారని, వచ్చే నెలలో మూసి ప్రక్షాళన కోసం 25 వేల కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచి దశలవారీగా మూసి ప్రక్షాళనచేపట్టనున్నామని తెలిపారు. నల్గొండలో ఎస్ ఎల్ బి సి గంధం వారిగూడెం మెడికల్ కళాశాల పక్కన " రాజీవ్ ప్రాంగణంలో" నిర్వహిస్తున్న బహిరంగ సభకు లక్ష మంది ప్రజలు హాజరుకానున్నారని, ప్రజలందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున వచ్చి ప్రజా పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ ,అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రాములు నాయ క్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్,ఆర్డీవో అశోక్ రెడ్డి,డి ఎస్ పి శివారాం రెడ్డి, తదితరులు ఉన్నారు.

# దేవరకొండ ఆదర్శ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కలకలం

## (మొదటి పేజీ తరువాయి..)

దేవరకొండ పరిధిలోని పెంచికల్ పహాడ్ లో ఉన్న ఆదర్శ పాఠశాలలో మరో ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. గురువారం మధ్యాహ్నం విద్యార్థులు భోజనం చేసిన తర్వాత అనసూయ 9వ తరగతి, అనన్య 9వ తరగతి, అనసూయ 9వ తరగతి, ఉదయ్ 6వ తరగతి , మంగ్త 6వ తరగతి అనే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. కలుషిత ఆహారం తిని 5 మంది విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపునొప్పితో బాధపడ్డారు. వెంటనే అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది అస్వస్థతకు గురి అయిన విద్యార్థులను అంబులెన్స్ లో దేవరకొండ పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం. పీఏ పల్లి ఆదర్శ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయి 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. 2 రోజులకే దేవరకొండ ఆదర్శ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన జరగడంతో విద్యార్థులలో భయాందోళన నెలకొంది. విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందన్న వార్త వారి తల్లిదండ్రులకు తెలియగానే ఆందోళనకు గురై వెంటనే ఆసుపత్రికి చేరుకున్నారు. ఈ సంఘటనపై పాఠశాల అధికారులను ప్రశ్నించారు. విద్యార్థి సంఘాల నేతలు, అధికారులు ఆసుపత్రికి చేరుకుని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. కలుషిత ఆహారం తినడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు కు గురయ్యారని ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.

# నేడు కోదాడ, హుజూర్‌గర్ నియోజకవర్గాల్లో మంత్రుల పర్యటన

ప్రభాతవార్త, సూర్యాపేట

నేడు కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గం రాష్ట్ర మంత్రులు పర్యటించనున్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు వారు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర మంత్రులు నలమా ద ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ముందుగా హుజూర్నగర్ లో పాత, కొత్త బస్టాండ్లను సందర్శిస్తారు. హుజూర్నగర్ లో 8 కోట్లతో నిర్మించే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, సబ్ డివిజన్ కార్యాలయాల భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. రెండు కోట్లతో నిర్మించే గోవిందాపురం బ్రిడ్జి కి శంకుస్థాపన చేస్తారు. చిలుకూరులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. కోదాడ ఆర్టీసీ డిపోను పరిశీలిస్తారు. కాపుగల్లులో 20 కోట్లతో నిర్మించే ఆర్ అండ్ బి డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలో కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన లు, ప్రారంభోత్సవాలు చేయిస్తున్న నేపథ్యంలోరెండు నియోజకవర్గాలకు మహర్దశ కలుగుతుంది. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# తూకం ... డీలర్లకు శఠగోపం

## (మొదటి పేజీ తరువాయి..)

తరలిస్తూ అధికారులు శఠగోపం పెడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. 100 క్వింటాల్లో ఒక క్వింటా వరకు తూకం శఠగోపం పెడుతున్నట్లు తెలిసింది. ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్‌షాపులకు చేరే బియ్యాన్ని ఎక్కడ అక్రమాలకు తావు ఇవ్వకుండా పకడ్బందీగా లబ్ధిదారులకు రేషన్‌బియ్యాన్ని పంపిణీ చేయడానికి సమూల మార్పులకు శ్రీకారం చుడుతున్నా ... క్షేత్రస్థాయిలోని కొంతమంది అధికారులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. ఫలితంగా స్టేజ్ 01 గోదాం నుంచి స్టేజ్2 గోదాములకు చేరే రేషన్‌బియ్యాన్ని గోదాముల్లో దిగుమతి చేసి రేషన్ డీలర్లతో బయోమెట్రిక్ విధానంలో వేలిముద్రలు తీసుకుని సదరు రేషన్ షాపుకు అందాల్సిన రేషన్‌బియ్యాన్ని తూకం వేసి లారీల ద్వారా గోదాం ఇంచార్జ నిర్వహకులకు ఎగుమతి చేయాల్సి ఉంది. కాగా క్షేత్రస్థాయిలో మాత్రం బిన్నమైన వాధనలు వినిపిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో భువనగిరి, ఆలేరు, రామన్నపేట, చౌటుప్పల్, మోత్కూరు, ఎం.ఎల్.ఎస్ (మిడిల్ లెవెల్ స్టోర్) పాయింట్‌ల ద్వారా రేషన్ షాపులకు పీడీఎస్ బియ్యం సరఫరా జరుగుతుంది. ఇదిలా ఉండగా ... రేషన్‌షాపుల్లో నాణ్యమైన బియ్యాన్ని రేషన్‌లబ్ధిదారులకు పంపిణీ చేయాలనే బృహత్కర లక్ష్యంతో ప్రభుత్వం సెప్టెంబర్ 05,2023 నుంచి ఈ రేషన్‌కార్డులో పొందుపరిచిన కుటుంబసభ్యుల వివరాలను కేవైసీ నమోదుకు శ్రీకారం చుట్టింది. కాగా ... ఎక్కడా ఎటువంటి అవకతవకలు జరుగకుండా రేషన్‌డీలర్‌ల సమక్షంలోనే రేషన్‌షాపులకు చేరాల్సిన బియ్యాన్ని తూకం వేయాల్సిన అధికారులు తూకాలు వేయకుండానే బస్తాల లెక్కన తూకాలను లెక్కలకు తీసుకుంటూ రేషన్‌షాపులకు సరఫరా జరుగుతుండడంతో బస్తా తూకాల్లో వ్యత్యాసాలు చోటుచేసుకుంటుండడంతో రేషన్‌డీలర్‌లు లభోధిభోమంటున్నారు. బయోమెట్రిక్ ఇచ్చిన కొంతమంది రేషన్ డీలర్‌లు తూకం వేయకుండా ఎలా లారీలోకి ఎత్తుతున్నారని నిలదీస్తే మీ రూట్లో ఈ రోజు లారీ రావడం లేదని సమాధానం చెప్పడంతో పాటు సవాలక్ష కొర్రీలు అధికారుల నుంచి ఎదురవుతుండడంతో గత్యంతరం లేక రేషన్‌డీలర్‌లు తలలు ఊపాల్సిన దుస్థితి దాపురించింది. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అన్నట్లుగా ఉందట ఇక్కడ అధికారుల పనితీరు. కాగా ప్రస్తుతం ఎంఎల్‌ఎస్ పాయింట్లలో విధులు నిర్వహించే డేటా ఎంట్రీ ఆపరేటర్ (డీఈవో)ల పర్యవేక్షణలో కొనసాగాల్సిన దుస్థితి దాపురించింది. కాగా ... ఇటీవల జిల్లా కలెక్టర్ ఎంఎల్‌ఎస్ పాయింట్ల ద్వారా రేషన్‌షాపులకు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహకులకు, ఐసీడీఎస్, సంక్షేమ వసతి గృహాలకు చేరాల్సిన బియ్యాన్ని సైతం సంబంధిత శాఖల సిబ్బంది పర్యవేక్షణలో బయోమెట్రిక్ తీసుకుని తూకం వేయాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన ఆలేరు, రామన్నపేట, చౌటుప్పల్, పరిధిలోని ఎంఎల్‌ఎస్ పాయింట్లలో తూకాలు వేయకుండానే బస్తాల లెక్కన రేషన్‌బియ్యాన్ని సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

జిల్లా పరిధిలోని ఒక రేషన్‌షాపుకు గురువారం మధ్యాహ్నం దిగుమతి చేసిన బియ్యం బస్తాను తూకం వేస్తే 49.900ల గ్రాములు మాత్రమే ఉండడంతో పేరు వెల్లడించడానికి నిరాకరించిన ఒక బాధిత డీలర్ తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియని ఆవేదనను ప్రభాతవార్తతో వాపోయారు.ఇదే పరిస్థితి జిల్లాలో అనేకమంది రేషన్‌డీలర్లు ఎదుర్కొంటున్నట్లు సమా చారం. వాస్తవంగా ప్రతి రేషన్ షాపుకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని రేషన్‌డీలర్ సమక్షంలోనే తూకం వేసి షాపులకు ఎగుమతి చేస్తున్నట్లు జిల్లా ఉన్నతాధికారుల ముందు బల్లా గుద్ది వాదిస్తున్న ఎంఎల్‌ఎస్ పాయింట్ల ఇంచార్జుల తీరుపై రేషన్‌డీలర్ల నుంచి తీవ్ర అసంతృప్తులు వ్యక్తం అవుతున్నాయి.

జిల్లాలోని 17 మండలాల పరిధి లోని 421 గ్రామపంచాయతీల్లో గల 515 రేషన్‌షాపుల ద్వారా రూ.2,16,831 మం ది రేషన్‌కార్లు లబ్ధిదారులకు 4215 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రతి నెల సరఫరా జరుగుతున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రత్యేక నిఘా పెట్టి ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచి తూకాలు వేయకుండా అటు రేషన్‌షాపులకు, ఇటు ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన నిర్వహకులతో పాటు సంక్షేమ వసతి గృహాలకు సరఫరా జరుగుతున్న అధికారుల బాగోతంపై నిగ్గు తేల్చడానికి ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

# అంతర్ జిల్లా దొంగ అరెస్టు

15 .20 లక్షలు విలువచేసే బంగారు ఆభరణాలు స్వాధీనం
తాళం వేసిన గృహాలే లక్ష్యంగా దొంగతనాలు
కేసు వివరాలను వెల్లడించిన అదనపు ఎస్పి నాగేశ్వరరావు
ప్రభాతవార్త, సూర్యాపేట

తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకుని రెక్కీ నిర్వహించి ఇండ్ల తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న జనగామ జిల్లాకు చెందిన శీలంశెట్టి వెంకటరమణ అనే దొంగను గురువారం అరెస్ట్ చేసినట్లు అదనపు ఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన కేసుకు సంబంధించి వివరాలు వెల ్లడించారు. గురువారం ఉదయం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న జంగామ జిల్లా కు చెందిన శీలంచెట్టి వెంకటరమణ అనే వ్యక్తిని సూర్యాపేట పట్టణ సిఐ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఇతని తనిఖీ చేసి విచారించగా చాలా దొంగతనాలకు పాల్పడి, చాలా కేసుల్లో జైలుకు వెళ్లినట్లు గుర్తించడం జరిగినది. 2021, 2022 సంవత్సరాలలో సూర్యాపేట పట్టణము లో 2 దొంగతనాలు మరియు సూర్యాపేట రూరల్ ప్రాంతంలో ఒక దొంగతనాలకు పాల్పడ్డాడు. విచారణలో భాగంగా నిందితుడు జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద మరియు హైటెక్ కాలనీ నందు దొంగతనాలకు పాల్పడి బంగారం దొంగిలిచినట్లు ఒప్పుకున్నాడు. దీనిపై అక్టోబర్ 28 ,2022 సంవత్సరం లోహైటెక్ కాలనీకి చెందిన బొబ్బల రాములు అనే వ్యక్తి సూర్యాపేట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగినది. ఈ ఫిర్యాదు మేరకు దొంగతనం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. ఈ కేసులో నిందితున్ని అరెస్ట్ చేయడం



జరిగినది. అరెస్ట్ చేయబడిన నింధితునిపై విజయవాడ లో హిస్టరీ షీట్స్ ఉన్నట్లు గుర్తించారు. గురువారం రిమాండ్ కు తరలించడం జరిగినది.నిందితుడు నుండి సూర్యాపేట పట్టణ పోలీసులు 19 తులాల 15. 20 లక్షల విలువ గల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు. కేసు విచారణ పర్యవేక్షణ చేసిన సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవి ఈ కేసు చేదనలో బాగా పనిచేసిన ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఇన్స్పెక్టర్ వీరరాఘవులు, శ్రీ. ఏడుకొండలు, మరియు టెక్నికల్ టీం సిబ్బంది కర్నాకర్, కృష్ణ, సైదులు, శివ, మధు లను, జిల్లా పోలీసు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సెంటర్ సిబ్బంది సుధాకర్, రవి లను, మరియు పోలీసు స్టేషన్ సిబ్బందిని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అభినందించి రివార్డ్స్ అందించారు అని అదనపు ఎస్పి అన్నారు.




## అనుమానాస్పదంగా వ్యకి అదృశ్యం

రామన్నపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన మల్లం వరప్రసాద్ అనే 29 సంవత్సరాల వ్యక్తి ఈ నెల 4న ఇంటినుండి భువనగిరిలో తాను చేస్తున్న డ్యూటీ నిమిత్తం ఉదయం వెళ్ళి అతను సాయంత్రం వరకు రాలేదని అతనికి ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని ఎక్కడ వెతికినా జాడ తెలియరాలేదని వరప్రసాద్ అన్న బాలకృష్ణ గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లయ్య విలేఖరులకు తెలిపారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

ప్రభాతవార్త నాగార్జునసాగర్ డిసెంబర్ 5నల్గొండ



జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ అన్నారు. పంజాబ్ లోని లూధియానాలో జరిగే జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున తమ విద్యార్థులు ప్రాతినిధ్యం వహించ నున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ త మ విద్యార్థులు జె. సుప్రివ రాజ్,ఎండి సభానూర్ నవంబర్ 23, 24, 25 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలోని కలవల గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్ 17 నెట్ బాల్ టోర్నమెంట్ లో అద్భుత ప్రతిభ కనబరిచి జయ కేతనాన్ని ఎగురవేసి తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యి ఈనెల 11, 12,13 తేదీలలో పంజాబ్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్నారని ఇది తెలంగాణ రాష్ట్రానికే పాటు తమ పాఠశాలకు గర్వకారణమని అన్నారు జాతీయ స్థాయి పోటీ లో కూడా మంచి ప్రతిభ కనబరిచి పతకంతో తిరిగి రావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరిని సిస్టర్ క్లారా, పాఠశాల ఉపాధ్యాయులు, సహ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు

## నిరవధిక సమ్మెకు పిలుపు నిచ్చిన సమగ్ర శిక్షణ ఉద్యోగులు

నిడమనూర్ డిసెంబర్5 ప్రభాతవార్త



నిడమనూరు మండలంలో తెలంగాణ సమగ్ర శిక్షణ ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు గురువారం నిడమనూర్ మండల విద్యాధికారి ఎల్ వెంకన్న నిడమూరు కాంప్లెక్స్ హెచ్ఎం ఎం గౌతమ్ సమ్మె నోటీసులు ఇచ్చారు ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వజ్జ మల్లయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని సంవత్సర కాలంలో వివిధ రూపాలలో నిరసన తెలిపిన స్పందించలేదని అందుకు రేపటినుండి మూడు రోజులు మండల స్థాయిలో నిరసనలు చేస్తామని ఈనెల10 నుండి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లుతెలిపారు.ఈ కార్య క్రమంలో ఎం ఐ ఎస్ శ్రీను,సీసీఓ గంగరాజు, సి ఆర్ పి ఆంజనేయులు, అనంత రాములు ఐఆర్పి వెంకటేశ్వర్లు మెసెంజర్ నరసింహా పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్ల పంపిణి

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 5:



వీరసేన, కేజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశానుసారం అనుముల మండలంలోని బీసీ,ఎస్సీ, మైనార్టీ, గురుకుల, కస్తూర్బా, సంక్షేమ హాస్టల్లో ఉన్న సుమారు 2200 మంది విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజ రమేష్ యాదవ్ మాట్లాడుతూ చలికాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల్ చంద్రారెడ్డి, కౌన్సిలర్ పిల్లి ఆంజనేయులు, తక్కెళ్ళపల్లి సైదులు, పాండు నాయక్, జూపల్లి శ్రీనివాస్, నేర్మటి వెంకటరెడ్డి, నకిరేకంటి సైదులు, చల్లా మట్టారెడ్డి , వర్గాల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా పాలన, ప్రజా విజయోత్సవ కార్యక్రమం

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 5:

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఎస్ఈఆర్ పి ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ నియోజకవర్గపు ప్రజా పాలన, ప్రజా విజయోత్సవం కార్యక్రమం ని 6 తేదీ శుక్రవారం హాలియాలోని లక్ష్మీ నరసింహ గార్డెన్ లో 12 గంటలకు నిర్వహిస్తున్నట్లు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జి రీజినల్ మేనేజర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారనీ ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు మరియు మహిళా సంఘాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై మహిళా సంఘాలకు అవగాహన కల్పించడం, రుణాల పంపిణీ జరుగుతుందని తెలిపారు.

## నల్గొండ జిల్లా మహిళా కబడ్డీ జట్టు ఎంపిక

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 5

: నల్లగొండ జిల్లా మహిళా కబడ్డీ జట్టును ఎంపిక చేసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూలోకరావు, కర్తవ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ జట్టు ఎస్కె.ఆయేషా అలీ నగర్, కే.అంజలి దుగ్గేపల్లి, ఎం.స్వాతి మిర్యాలగూడ ఎం.కీర్తి ఇబ్రహీంపేట, టి. హన్సిక తిరుమలగిరి, ఆర్.నందిని మల్లేపల్లి, ఎం.అభినయశ్రీ కట్టంగూర్, ఎండి. అప్మా అలినగర్, వి.మోనిక నల్లగొండ, వి.సాయి అభిజ్ఞ తిరుమలగిరి, వి.పూజ దేవరకొండ, ఎన్. పావని యాదగిరి పల్లి, స్టాండ్ బైగా ఆర్ లక్ష్మి మిర్యాలగూడలు ఎంపిక కాగా కోచ్ గా ఎండి అన్వర్ ఖాన్, మేనేజర్ గా నాగమణిలు వ్యవహరించబడినట్లు తెలిపారు. ఈనెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియం లో జరిగే 71 వ అంతర్ జిల్లాల మహిళల తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో తలపడనున్నట్లు వారు పేర్కొన్నారు.

## స్వాములకు అన్న సమారాధాన నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 5:



హాలియా మున్సిపాలిటీలోని రామా లయంలో అఖిలభారత అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యం లో స్వాములకు నిర్వహిస్తున్న అన్న సమారాధనలో సాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సతీమణి భవానీతో కలిసి గురు వారం స్వాములకు అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మాలాధారణ ఇరుముడి ధరించి శబరిమలై బయలుదేరి వెళ్లారు. అదేవిధంగా బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భగత్ మాతృమూర్తి నోముల లక్ష్మి, అయ్యప్ప, ఆంజనేయ, దత్తాత్రేయ, భవాని తదితర స్వాములు పాల్గొన్నారు.

## రెండు వైన్స్‌షాపుల్లో చోరీ

చింతపల్లి,5డిసెంబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని రెండు వైన్స దుకాణాల్లో దుండగులు చోరీకి పాల్పడిన ఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని శ్రీ సాయి వైన్స,దుర్గ వైన్స్‌లో తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు వైన్స్ దుకాణం పైకప్పు రేకులను పూర్తిగా ధ్వంసం చేసి చోరీకి పాల్పడినట్లు తెలిపారు. దుర్గా వైన్స్40 వేల రూపాయల నగదు,20 వేల రూపాయల మద్యం, శ్రీసాయి వైన్‌లో 15వేల రూపాయల నగదు అపహరించకొనిపోయినట్లు తెలిపారు. వైన్స్ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## డ్రగ్స్, సైబర్ నేరాలపై కళ బృందంతో అవగాహన

మునగాల డిసెంబర్ 5 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల ప్రకారం ఆకుపాముల లోని బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాల లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందం తో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు అని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు.



యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక,పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, అసిస్టెంట్ ప్రిన్సిపల్, గోపాల కృష్ణ, వార్డెన్ నరేష్ కళాబృందం ఇంచార్జ యల్లయ్య, గోపయ్య, గురు లింగం, క్రిష్ణ,చారి, నాగర్జున విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి డి ఐ ఈ ఓ భాను నాయక్

నడిగూడెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త.

ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు అధ్యాపకులు ప్రత్యేక కృషి చేయాలని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి బి భాను నాయక్ కోరారు గురువారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల గురుకుల కళాశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అధ్యాపకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాలలో 90 రోజుల యాక్షన్ ప్లాన్ ను అందరు అధ్యాపకులు అమలు చేయాలన్నారు కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించాలని చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు ఈ నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో సిలబస్ను పూర్తి చేయాలన్నారు



కళాశాలలో తప్పనిసరిగా ఉదయము సాయంత్రం వేళల్లో స్టడీ అవర్స్ నిర్వహించాలని వ్యక్తిగత సెలవులకు తావివ్వకుండా విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు . ప్రయోగశాలలో విద్యార్థులతో ప్రయోగాలను ప్రాక్టీస్ చేయించాలన్నారు. లెక్చరర్ లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. మెరుగైన ఫలితాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ ,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వాణి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అధ్యాపకులు పాల్గొన్నారు.

## వర్క్ షాప్ ల నిర్వహణతో విద్యార్థులకు ప్రయోజనం

కోదాడ, డిసెంబర్ 5, ప్రభాతవార్త:



ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాపుల నిర్వహణ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ పేర్కొన్నారు. కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులకు గత నాలుగు రోజులుగా దేవోప్స్ అంశంపై నిర్వహించబడుతున్న వర్క్ షాప్ ముగింపు కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొని మాట్లాడారు . నాలుగు రోజులపాటు దేవోప్స్ అనే అంశంపై ఎస్ కే సలీం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్ లో దేవోప్స్ ఉపయోగించి అప్లికేషన్స్ ని తక్కువ సమయం లో సాఫ్టువేర్ అప్లికేషన్ నీ ఎలా డెవెలప్ చేయాలో విద్యార్థినులకు వివరించి వారితో ప్రయోగాత్మకంగా నిర్వహించి నట్లు ఆయన తెలిపారు ఇలాంటి వర్క్ షాపులను నిర్వహించడం ద్వారా విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు..ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ డా.సిహెచ్ నాగార్జున్ రావు , ప్రిన్సిపాల్ గాంధీ , విభాగాధిపతి డా . స్రవంతి మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు

## కళ్యాణ మండపానికి విరాళం

నడిగూడెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త.



శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం నడిగూడెం దేవాలయాలకు అనుబంధంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకొచ్చి విరాళాలు ప్రకటించారు. ..రత్నవరం గ్రామానికి చెందిన సోమవీరయ్య భారతమ్మ 15,120 రూపాయలువిరాళముగా గురువారం అందజేశారు. కోదండరామస్వామి దేవలయ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకటరత్నం కార్యదర్శి కొండ వెంకట సత్యనారాయణ.మొరిశెట్టి రమణారావు వందనపు దయాకర్ కోశాధికారి వందనపు సూర్యప్రకాశ్ రావు లు దాతలను అభినందించారు. దాతలు ముందుకొచ్చి సహకరించాలని కోరారు.

## పోరాట యోధుల ఆశయాలు ఆదర్శం కావాలి

నడిగూడెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త.



నడిగూడెం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ మల్లు వెంకటనరసింహారెడ్డి 20 వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం నీ బాంచన్ దొర కాల్ మొక్కుతా అన్న మట్టి మనుషులతోనే బంధుకుల్ పట్టించి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపించిన విప్లవ యోధుడు మల్లు వెంకట నరసింహారెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఎస్కే సైదా, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, శాఖ కార్యదర్శి ముసుకు వీరస్వామి, రెంటాల శ్రీను, కోటయ్య, నరసయ్య,పెంట, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో భోజనం చేస్తున్న తాసిల్దార్

మునగల డిసెంబర్ 5 ప్రభాతవార్త



భోజనం తనిఖీలో భాగంగా స్థానిక ఎస్సీ బాలుర హాస్టల్లో తాసిల్దార్ ఆంజనేయులు భోజనం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్సీ బాయ్స్ హాస్టల్ మునగాల తనిఖీ చేయడం జరిగిందన్నారు.హాస్టల్లో నిల్వ ఉన్న సరుకులను కూరగాయలను, వంటగదిని, స్టోర్ రూమ్ ను పరిశీలించడం జరిగింది. ప్రతి హాస్టల్లో స్కూళ్లలో తప్పనిసరిగా విద్యార్థులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేయాలి. ప్రతిరోజు వంట కార్యక్రమానికి ముందు వంట తదుపరి కచ్చితంగా సంబంధిత స్కూల్ హెడ్ కాని హాస్టల్ హెడ్ విద్యార్థులతో పాటు పరిశీలించాలన్నారు. ముందస్తుగా స్కూల్ హెడ్ టీచర్ భోజనము చేసి సరిగా ఉన్నట్లయితే సదరు రిజిస్టర్లో ధృవికరించి సరిగా ఉందని నిర్ధారించుకొని తదుపరి విద్యార్థులకు వడ్డించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, హాస్టల్ వార్డెన్ భాస్కర్ పాల్గొన్నారు

## కోదాడ



వార్త

## నేలను ఆరోగ్యంగా పరిరక్షించుకోవాలి ఏడిఏ ఎల్ల య్య

మునగాల డిసెంబర్ 5 ప్రభాతవార్త



రైతులు నేలని ఆరోగ్యంగా పరిరక్షించుకోవాలని గోడ ఏ డి ఏ ఎల్లయ్య అన్నారు. ప్రపంచ నేల దినోత్సవం లో భాగంగా మండలం లో ని రేపాల గ్రామాల్లో రైతు వేదికలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన నేలలు పెంపొందించడం, రసాయన ఎరువులు, పురుగుమందులు అధిక మోతాదులో వాడటం వల్ల భూమికి జరిగే నష్టాలు, నేల రకాలు, వాటిలో నీటి నిల్వ సామర్థం, పోషకాల లభ్యత, తెలిపారు భూమిని ఆరోగ్యంగా ఉంచడానికి పచ్చిరొట్ట ఎరువుల వాడకం, సూక్ష్మ పోషకాల కొరతను గుర్తించి నివారించడం, విధానాలను వివరించారు. వేసవిలో వాలు కు అడ్డంగా లోతు దుక్కులు చేయడం, వరి కొయ్య కాలు కాల్చకుండా భూమిలోనే కలియతిప్పడం లాభాలను చెప్పారు. నీటిలో లవణాల వలన భూమిలో వచ్చే చౌడు సమస్యలు, భూమి తయారీ, దాన్ని సంరక్షించుకునే పద్ధతి మొదలైన అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతు స్థాయిలో మట్టి నమూనాల సేకరణ పై మట్టి నమూనాల ఆవశ్యకతపై రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి రాజు, రేపాల వ్యవసాయ విస్తరణ అధికారి నాగు రైతులు తదితరులు పాల్గొన్నారు

## జడ్పీహెచ్ఎస్ కు పూర్వ విద్యార్థుల వితరణ

కోదాడ, డిసెంబర్ 5, ప్రభాతవార్త:



పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 1982 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాలకు బీరువా కంప్యూటర్ ప్రింటర్ లను గురువారం బహుకరించారు. ఎండి .యాకూబ్ అలీ సౌజన్యంతో వారి మిత్రులు పూర్వ విద్యార్థి డాక్టర్ బి. హరికృష్ణా రెడ్డి ఆర్థిక సహకారంతో ఇనుప బీరువా, పూర్వ విద్యార్థి నిజామాబాద్ సీఐ యం.రాజు తండ్రి రాజారత్నం జ్ఞాపకార్థం, కంప్యూటర్ ప్రింటర్ పరికరాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ లు పూర్వ విద్యార్థులను అభినందించారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందించిన చేయూతను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో పూర్వ విద్యార్థులందరూ దాతృత్వ గుణంతో , స్ఫూర్తిదాయకంగా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ , సీనియర్ ఉపాధ్యాయులు వి మీనాక్షి, ఇ .శ్రీనివాసరెడ్డి, ఎస్.కె ఖా జా మియా, బడుగుల సైదులు, ఎం జానకిరామ్, వి. శ్రీనివాసరావు, ఎస్ కే జానీ పాల్గొన్నారు.

## నేడు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పరిశీలనకై నలుగురు మంత్రులు రాక

ప్రభాతవార్త 5 నార్కట్‌పల్లి

7న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రాహ్మణ వెల్లం నా ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు నలుగురు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పొన్నం ప్రభాకర్ వస్తు సీఎం పర్యటన కేంద్రాన్ని పరిశీలిస్తున్నట్టుగా తెలిసింది

## సీఎం సహాయనిధితో పేదలకు మేలు ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల రూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త :



సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన శిరసు వనజ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందింది. ఆమె ఆర్థిక ఇబ్బందులతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో మంజూరైన రూ.18వేలు చెక్కురూపంలో గురువారం లబ్ధిదారురాలికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిన్నకాపర్తి గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఆవుల రమేష్, మాజీ వార్డు సభ్యుడు మామిడి నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేలను ప్రతిఒక్కరు సంరక్షించుకోవాలి

మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు





**చిట్యాల రూరల్, డిసెంబర్ 05, ప్రభాతవార్త :** మానవాళికి ఆహారం అందించే నేలను ప్రతిఒక్కరు సంరక్షించుకోవాలని చిట్యాల మండల వ్యవ సాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు పేర్కొన్నారు. ప్రపంచ మృత్తికా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం చిట్యాల మండలంలోని అన్ని రైతు వేదికలలో మృత్తికా (నేల) సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా గుండ్రాంపల్లి గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూమి పైనున్న పొరను మాత్రమే నేలగా పరిగణించబడుతుందని, జీవరాశులతో మిళితమై, సేంద్రీయ పదార్థాలు కలిగి ఉండడంతో మొక్కల పెంపకానికి దోహదపడతాయని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని కోరారు. నేల స్వభావాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందన్నారు. రాబోయే తరాలకు ఆహారాన్ని అందించడానికి ఆరోగ్యకరమైన నేలను అందుబాటులో ఉండేలా చూడాలని, నేల సారాన్ని కోల్పోతే భావితరాలకు ఆహార సమస్య ఏర్పడుతుందని తెలిపారు. పంట మార్పిడి చేయడం ద్వారా నేల సారాన్ని రక్షించుకోవచ్చుని, కోత కోసిన తర్వాత వరి కొయ్యలు తగలబెట్టకుండా భూమిలో కలియదున్నుకోవడం వల్ల భూసారం పెరుగుతుందని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము వంటి మొక్కలను పెంచి భూమిలో కలియదున్నడం వల్ల నేల సారం పెరుగుతుందని, వర్షాలకు భూసారం కొట్టుకుపోకుండా వర్షపునీరు భూమిలోనే ఇంకిపోయేటట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భూసార పరీక్షలు చేయించి, పోషకాల విలువలు తెలుసుకున్న తర్వాతనే అవసరాల మేరకు ఎరువులను వాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు వీణకుమారి, కృష్ణకుమారి, శశాంక, మనీష, వాసుదేవరెడ్డి, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

రామన్నపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త



ఈ నెల 7న నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు అనంతరం నల్లగొండ ఎన్‌జి కళాశాలలో నిర్వహించే భారి బహిరంగ సమావేశానికి మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు బారీ సంఖ్యలో తరలివచ్చి ఆయన పర్య టనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం అయిన సందర్భంగా రాష్ట్రంలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరుగు తున్నాయని హామి ఇచ్చిన 6 గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తూ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ముందుకు దూసుకుపోతున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్‌ను అనుసరించి రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పిసిసి అధికార ప్రతినిధులు మేడి రవిచంద్ర, పట్టణాద్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ మహిళా కాంగ్రెస్ మండలా ద్యకురాలు గాదె శోభరాణి,సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, జినుకల ప్రబాకర్,పున్న రమేష్,వనం చంద్రశేఖర్, గోదాసు పృద్విరాజ్, మాజి ఎంపిటిసి మాదూరి జ్యోతి,మహమ్మద్ నాసర్,రాయిని రమేష్,నల్ల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "సెంటు ఆన్స్ హైస్కూల్"కి స్టేట్ మూడో ర్యాంక్ సాధించిన భూపతి పూజిత

నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 5



రాష్ట్రీయ హిందీ ప్రతిభ పరీక్ష పరీక్షల ఫలితాలను విడుదల చేస్తూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల విద్యార్థులు తమ సత్తా చాటారని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ అనిల్ కుమార్ దివేది ఒక ప్రకటనలో తెలిపారు. ఇది ఇలా ఉండగా హిందీ ప్రతి పరీక్షల్లో మన నకిరేకల్ పట్టణంలోని సెయింట్ ఆన్స్ హై స్కూల్ ఆరవ తరగతి చదువుతున్న భూపతి పూజితకు స్టేట్ 3వ ర్యాంకు సాధించినది. ఈ సందర్భంగా పాఠశాల యొక్క ప్రిన్సిపల్ సిస్టర్ లీనా ఆంటోనీ పూజిత కు మరియు ఆ పాఠశాలలోని హిందీ టీచర్గా బోధించుచున్న ఎండి మహమూద్ అలీ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ మన పాఠశాలలో అంకితభావం గల ఉపాధ్యాయులు ఉండటం చే స్టేట్ మూడవ ర్యాంకు సాధించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ నెల 13వ తేదీ శుక్ర వారం నాడు హైదరాబాదులో అభ్యర్థులని తెలంగాణ సారస్వత పరిషత్ లో అతిథుల చేతుల మీదుగా నగదు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రం, పూజిత కి అంద జేస్తారని, స్కూల్ ప్రిన్సిపల్ తెలియజేశారు. అవార్డు రావడానికి కారణమైన హిందీ ఉపాధ్యాయుడు ఎండి మహమూద్ అలీ మాట్లాడుతూ టీచర్లు చేసిన బోధనను చక్కగా విని, క్షుణంగా పాఠ్య పుస్తకం చదవడం వల్లనే ర్యాంకు సాధ్యమైనదని తెలిపారు. ర్యాంకు వచ్చినందుకు గాను నాకు చాలా ఆనందం కలిగినదని హిందీ ఉపాధ్యాయుడు తెలిపారు.

## అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయించాలని ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి

రామన్నపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న అదాని కంపెనీ వారి అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు గురువారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆద్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. మండల ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఈ ప్రాంత ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకొని కంపెనీని రద్దు చేయించాలని వారు కోరారు.మండలంలోని తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని,వారికి 250గజాల స్థలాన్ని కేటాయిస్తూ నెలకు 25,000 ఫించన్ ఇప్పించాలని ప్రొఫెసర్‌ను కోరినట్లు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ శేక్ చాంద్,టియూఎం మండలాద్యక్షులు నోముల శేఖర్,జేఏసి నాయకులు మార్టిన్ ,అబ్రహం, రాజు, బొడ్డుపల్లి లింగయ్య,ఎండి ఇమామ్,గడ్డం యాదగిరి ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ పెద్దవూర మండల నూతన కమిటీ ఎన్నిక



**పెద్దవూర, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** పెద్దవూర మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో భాగంగా పెద్దవూర మండల అధ్యక్షుడిగా బట్టుగూడెం గ్రామానికి చెందిన ఆదిమళ్ల సత్యనారాయణను ఎన్నుకోవడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శిగా తరి రవికుమార్‌ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంఘాన్ని సాగర్ నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేస్తామని తెలిపారు.

## వీఎన్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలి:సిపిఐ(ఎం)

ప్రభాతవార్త 5 నార్కట్‌పల్లి



తెలంగాణ సాయుధ పోరాట యోధులు మల్లు వెంకట్ నర్సింహారెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలని సిపిఐఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న అన్నారు గురువారం వర్ధంతి సందర్భంగా సిపిఐ(ఎం) ఆఫీసులో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు ఉద్యమంలో అనేక ఆటుపోట్లు ఎదురైన నికరంగా అదరక బెదరక తన ఊపిరి ఉన్నంత వరకు ఎర్రజెండా నాయకత్వంలో అనేక ఉద్యమాలు రూపొందించారని అన్నారు నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం తరపున గెలిచిన ఎమ్మెల్యేలను ఎంపీలను మీరు నిరంతరం జిల్లా ప్రజల కోసం చట్టసభలో కొట్లాడాలని సలహాలు సూచనలు చేసేవారు ఆయన స్ఫూర్తితో కార్మికులు కర్షకులు యువత విద్యార్థి నడుంబిగించి ఉద్యమాలు చేయవలసిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల మాజీ కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటీ సభ్యులు కల్లూరి యాదగిరి, కొప్పు శ్రవణ్,కుమ్మరి శంకర్, దండు రవి,బుల్లెదు, సైదులు పాల్గొన్నారు

## రైతులకు అవగాహన కార్యక్రమం



**పెద్దవూర, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** ప్రపంచ మృత్తికా దినోత్సవం సందర్భంగా పెద్దవూర రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ కార ్యక్రమానికి పెద్దవూర పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. రైతులకు మృత్తికా సంరక్షణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో సందీప్, ఏఈవో ఆంజనేయులు, మదూకర్, స్వాతి, శారద, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

మర్రిగూడ,5డిసెంబర్,ప్రభాతవార్త:

మర్రిగూడ మండలంలోని అన్ని రైతు వేదికలలో ప్రపంచ మృతిక(నేల) దినోత్సవం సందర్భంగా గురువారం వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మట్టి నమూనాలను ఎలా సేకరించాలని విషయంపై రైతులకు ప్రయోగాత్మకంగా వివరించారు.ఎరగండ్లపల్లి రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి (ఇన్చార్జి) పి.మల్లేష్ ,మర్రిగూడ రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి రైతు తమ నేలని భూసార పరీక్ష చేయించుకోవాలని, పచ్చిరొట్టె ఎరువులు, పశువులపేడ,ఇతర సేంద్రీయ ఎరువులను ఉపయోగిస్తూ భూసారాన్ని పెంచాలని ,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని రైతులను కోరారు.అనంతరం జిల్లా వ్యవసాయ



అధికారి పి.శ్రవణ్ కుమార్ తమడపల్లి గ్రామంలో వారి లాగిన్‌లో వచ్చిన వివిద సర్వే నెంబర్లలో ఏయే పంటలు ఉన్నాయో క్షేత్ర ప్రదర్శన చేసి ,రైతు పంటను బుకింగ్ సైట్లో పరీక్షించారు. రైతులను కలిసి పంటల స్థితిగతులు,యాసింగికి ఏ పంటలు వేస్తున్నారు అనే విషయాలను వారితో చర్చించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ,తుమ్మడపల్లి ఏఈవో నాగస్వాతి పాల్గొన్నారు.

## మర్రిగూడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా

### ..కోడాల అల్వాల్ రెడ్డి ఏకగ్రీవ ఎంపిక

మర్రిగూడ,5డిసెంబర్,ప్రభాతవార్త:



కాంగ్రెస్ మర్రిగూడ మండల అధ్యక్షులుగా కోడాల అల్వాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన ఆల్వాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు.ఈయన గతంలో వట్టిపల్లి ఎంపిటిసిగా సింగిల్ డిజిట్‌తో ఓడిపోయినప్పటికీ పలు గ్రామాల్లో ఆయన తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీ తరపున సేవలందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు.కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులుగా ఎన్నికోబడిన అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిదంగా పార్టీ ఆదేశాలమేరకు తాను మండల ప్రజలకు ,కార్యకర్తలకు చేరువగా సేవలందించేందుకు నిరంతరం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

## పురాతన మల్లెపాయ గట్టు మల్లప్ప స్వామిని దర్శించుకున్న

### ..అయ్యప్ప స్వామి మాలధారులు

తిరుమలగిరి(సాగర్),5డిసెంబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాజవరం గ్రామ శివారులో గల దట్టమైన అడవిలో రెండు గుట్టల మద్య లోయలో వందల ఏళ్ల క్రితం పురాత దేవాలయంలో వెలసిన మల్లెపాయగట్టు మల్లప్ప స్వామిని తిరుమలగిరి అయ్యప్ప స్వామి పీఠాధిపతి గురుస్వామి మునగాల నాగేశ్వర్‌రావు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప,శివ,ఆంజనేయ స్వామి మాలధారణ స్వాములు మల్లప్ప స్వామివారిని గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ కొన్ని వందల ఏళ్ల క్రితం వెలసిన మల్లప్ప స్వామి ఎంతో మహిమగల స్వామి అని,పిలిస్తే పలికే దైవం అని భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారు దేవడు అని అన్నారు. శివరాత్రిరోజు స్వామివారి జాతర అత్యంత వైభవంగా జరుగుతుందని ,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారని తెలిపారు. మాలధారణ చేసిన ప్రతి ఒక్క స్వామి మల్లప్ప స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. స్వామివారిని దర్శించుకున్నవారిలో గురుస్వాములు పగడాల సైదులు యాదవ్,పాతనబోయిన పెద్ద భాస్కర్,రాచమల్ల రామకృష్ణ,బత్తుల నాగ శంకర్,అయ్యప్ప ,శివ,ఆంజనేయ స్వాములు ఉన్నారు.

## పేరుపల్లి కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకై వినతి

కారేపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:సింగరేణి

మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో గ్రామస్తుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని మండల టిడిపి బీసీ సెల్ నాయకుడు వేములురి కోటా చారి అన్నారు. గురువారం పేరుపల్లిలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో కమ్యూనిటీ హాల్ ఆవశ్యకత ఉందన్నారు. గ్రామంలో చిన్న చిన్న కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు పేద ప్రజలకు అనువుగా ఉండేందుకు సుమారు 500 నుంచి 1000 మంది కూర్చునే విధంగా నిర్మించాలని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని ఇప్పటికే ఇటీవల కాలంలో గ్రామ పర్యటనకు వచ్చిన వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ కు వినతిపత్రం అందజేశామన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సాధ్యసాద్యాలు పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. త్వరగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఎమ్మెల్యేని కోరారు.

## కేతేపల్లి రైతువేదిక నందు ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం

కేతేపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త:



ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా నేలల పట్ల శ్రద్ద చూపటం సరైన యాజమాన్య పద్దతులతో వాటిని పరిరక్షించటం అనే అంశంతో కేతేపల్లి రైతు వేదిక నందు రైతులకు సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. సమావేశంలో రైతులకు మానవ మనుగడకు ఆధారం అయిన నేల యొక్క ప్రత్యేకతను వివరించి ప్రస్తుతం విచక్షణ రహితంగా వాడుతున్న ఎరువులు మరియు పురుగుమంధులు వలన నేల యొక్క ఆరోగ్యం, పోషకాల స్థాయి, భూసారం ఏ విధంగా క్షీనించిపోతుందో రైతులకు తెలియజేయటం జరిగింది. అలాగే భూసారాన్ని పెంచటానికి పచ్చిరొట్ట పైరులు సాగు చేయాలని తెలియజేయటం జరిగింది. సేంద్రియ పద్దతులు అవలంభించి ఆరోగ్యకరమైన పంటలు పండించాలని తెలియజేయటం జరిగింది. వరి కోసిన తర్వాత మిగిలిన వరి కొయ్యలను భూమిలోని కలియదున్నాలని, ఎట్టి పరిస్థితులలో వాటిని తగలబెట్టరాదని సూచించడం జరిగింది. వరో కొయ్యలను కాల్చడం భూమి సారాన్ని దెబ్బతీయటమే అని ఉపదేశించడం జరిగింది. వరో కొయ్యలను కాల్చినట్లయితే భూమిలోని మేలు చేసే మిత్ర పురుగులు, వానపాములు, మరియు ఇతర సూక్ష్మజీవులు చనిపోవడం జరుగుతుందని దీనివల్ల సమతుల్యత దెబ్బతిని భూమిసారం తగ్గిపోవడం జరుగుతుందని తెలియజేయడం జరిగిందని తెలిపారు. సమావేశంలో వివిధ గ్రామాల రైతు సోదరులు ఏఈఓ బాలరాజు, ఉమేష్, నాగరాజు, ఎంపీఓ పురుషోత్తం పాల్గొన్నారు.

## నెలల పసికందు ను కన్నతల్లే బావి లో వేసి

రూరల్, డిసెంబర్5, ప్రభాతవార్త:11

పాశవికంగా హత్య చేసిన ఘటన హుజూర్‌నగర్ మండలంలో చోటు చేసుకుంది. మాతృత్వానికే మచ్చ తెచ్చేలా ఉన్న ఈ అమానవీయ ఘటన గురించి ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన రణపంగు నవీన్ కు గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన మమత తో ఏడు ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి ఆరు ఏళ్ల కూతురు సాన్వి, బాబు అయాన్(11 నెలలు)ఉన్నారు. కాగా నవీన్ హుజూర్‌నగర్ పట్టణంలో ని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో కంపౌండర్ గా పనిచేస్తుండగా, మమత ఇంటి వద్దనే ఉంటున్నది . అప్పుడప్పుడు కుటుంబంలో మనస్పర్ధలతో తగాదాలు జరుగుతుండేవి. ఈ క్రమంలో బుధవారం రాత్రి డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్ళిన నవీన్ కు కూతురు సాన్వి ఒక్కతే ఇంట్లో కనిపించింది . దీంతో నవీన్ మమత, అయాన్ కోసం చుట్ట ప్రక్కల ఇండ్లలో వెతికాడు. వారి ఆచూకీ లభించకపోవడంతో ....ఇంటి దగ్గరలోని పొలంలో ఉన్న బావుల్లో వెతుకుతుండ గా ఓ బావిలో మమత మునుగుతూ కనిపించింది. వెంటనే నవీన్ సమీపంలోని గ్రామస్తుల సహాయంతో మమతను కాపాడారు. బాబు ఎక్కడ అని అడిగిన మమతను అడిగితే ఇంట్లో ఉన్నాడని కొద్దిసేపు , నాతోనే నీటిలో పడ్డాడని పొంతన లేని సమాదానం చెప్పింది. దీంతో గట్టిగా నిలదీయటంతో తానే నీటిలో వేసినట్లు అంగీకరించింది . దీంతో గురువారం బావిలో ని నీటిని తోడి, గజ ఈతగాళ్లతో వెతికించి బాలుడు మృత దేహాన్ని బయటకు తీశారు. కుమారుడు మరణానికి తన భార్య మమత కారణమని భర్త నవీన్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సిఐ చరమందరాజు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు





## ఉపాధ్యాయ సంఘాల సమ్మె నోటీస్

చింతపల్లి,5డిసెంబర్,ప్రభాతవార్త:



మండల సమగ్ర శిక్ష ఉదోయగుల సమ్మె నోటీస్ గురువారం ఎంఈవో అంజయ్యకు పిఆర్‌టియు ,టిఎస్ యుటిఎఫ్ ,టిపియుఎస్ నాయకులు అందించారు.ఈ సందర్భంగా సమగ్ర శిక్ష మండల స్థాయి సిబ్బంది మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలన్నీ అధికారంలోకి వచ్చిన వెంటనే చర్చించి పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకొని సమగ్ర శిక్షలో పని చేస్తున్న అన్ని క్యాడర్ల ఉద్యోగస్తులను వారి సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల ఎమ్మార్పిఎస్ సిబ్బంది, సిఆర్‌పిలు, పిటిఐలు,ఐఐఆర్పిలు పాల్గొన్నారు.

## ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నప్రసాద వితరణ

చింతపల్లి,5డిసెంబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఉన్న అయ్యప్ప ,శివ,ఆంజనేయస్వామి మాలధారణ చేసిన స్వాములందరికీ చింతపల్లి ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.మండల ప్రజలందరూ అయ్యప్ప,శివ,ఆంజనేయస్వామి దేవుళ్ల అనుగ్ర హం,ఆశిస్సులతో పాడి పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని స్వాములు తెలిపారు ఆ దేవదేవుళ్ల ఆశిస్సులు ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ సభ్యులపై ఉండాలన్నారు.ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## టిపియుఎస్ మండల కమిటీ ఎన్నిక

మర్రిగూడ,5డిసెంబర్,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మర్రిగూడ నూతన కవిటీని మర్రిగూడలో జరిగిన సవావేశంలో రాష్ట్ర బాధ్యులు పొనుగోటి రవీందర్‌రావు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం ు.మండల అధ్యక్షునిగా ఎం.శ్రీరమణ(జెడ్పీహెచ్ఎస్ మర్రిగూడ ),ఉపా ధ్యక్షునిగా శంకరయ్య(యుపిఎస్ సరంపేట), కార్యదర్శిగా జి.వెంకటేష్(యుపిఎస్ లెంకలపల్లి ),కోశాధికారిగా డి.ప్రవీణ్‌కుమార్ (పిఎస్ నర్సిరెడ్డిగూడెం)ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని,4డిఏలను,పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మాజి మంత్రుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

మర్రిగూడ,5డిసెంబర్,ప్రభాతవార్త:

అక్రమంగా మాజి మంత్రులు హరీష్‌రావు,జగదీశ్వర్‌రెడ్డిలను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలనను గురించి తెలుసుకొని సమస్యలపై ప్రశ్నించిన నాయకులను బెదిరించి అరెస్టు చేయడం సరికాదని అన్నారు. బిఆర్ఎస్ నాయకులకు అరెస్టులు కొత్తేమికాదని అన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు పోరాటం చేస్తుంటామని లింగం గౌడ్ అన్నారు.

# 25 కోట్ల అంచనాతో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 3*

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా గురువారం నాడు నకిరేకల్ పట్టణంలోని అమృత్ 2.0 పథకంలో భాగంగా మార్కెట్ యార్డు నందు నిమ్మకాయల మార్కెట్ నందు రూ. 25 కోట్ల రూపాయల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన.గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజు ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా పబ్లిక్ హెల్త్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో 25 కోట్ల అంచానతో పనులు ప్రారంభించాం రక్షిత మంచినీటి పథకం క్రింద 42 కిలోమీటర్లు పైప్ లైన్ ద్వారా నీల్లు అందిస్తున్నాంనకిరేకల్ పట్టణంలో... చివరి ఇండ్ల వరకు మంచి నీళ్ళు అందిస్తాం....ప్రజా పాలన వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ఈ నెల 07 న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేయు చున్నారు గత పాలనలో రాష్ట్రం అభివృద్ధి కి నోచుకోలేదు రానున్న 4 సంవత్సరాల్లో



అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతాము... ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్ అధికారులు స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు




## బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు

**: మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**చిట్యాల, డిసెంబర్ 5, ప్రభాతవార్త** బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు బిఆర్ఎస్ ప్రభుత్వంలోని అధిక నిధులు కేటాయించి పూర్తి చేశామని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం చిట్యాల విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం దామరచర్లలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, పేద విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దాలని ఆలోచనతో నల్గొండలో మెడికల్ కాలేజీలతోపాటు రైతులకు సాగునీరు ఇవ్వాలని బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టుకు తమ ప్రభుత్వం లోనే అధిక నిధులు కేటాయించి పనులు చేశామని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టులకు నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక రూపాయి కూడా మంజూరు చేయలేదని, గత ప్రభుత్వం పూర్తి చేసిన పనులకు శిలాఫలకాలు వేయించుకోవడం వస్తున్నారని విమర్శించారు. బ్రాహ్మణ ప్రాజెక్టుకు 500 కోట్లు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డిల సహకారంతో అధిక నిధులు మంజూరు చేయించి ట్రయల్ రన్ నిర్వహించామని తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద ల్యాండ్ ఈక్వేషన్ లైనింగ్ పనుల పూర్తికి 300 కోట్లు, కెనాల్ పనుల పూర్తికి 200 కోట్లు మొత్తం 500 కోట్లు విడుదల చేసి, పనులు పూర్తి చేసిన తర్వాత ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, కోనేటి ఎల్లయ్య, సుంకరి యాదగిరి, కొలను వెంకటేష్, జిట బొందయ్య, కందాటి రమేష్ రెడ్డి తదిరులు ఉన్నారు.

## ఆడవాళ్ళని అవమాన పరుస్తున్న ఆర్టీసీ డ్రైవర్

*ప్రభాతవార్త 5 నార్కట్పల్లి*





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వచ్చిన తొలి రోజునే ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంలో ఆడవారికి బస్సు ప్రయాణం ఉచితం అని చెప్పి తొలి సంతకం పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి ఆడపడుచులు ఉచిత బస్సు ఉండడం వల్ల నిత్యం ఉద్యోగాల కోసం,పనుల మీద బస్సు ఎక్కుతుండగా ఆర్టీసీ డ్రైవర్లు ఆడవారిని అవమానపరిచి దిగాల్సిన చోట దింపాల్సిన చోట ఆపాల్సిన చోట ఆపకుండా డిపోలనే ఆపుతామని మీ ఇష్టం ఉంటే ఎక్కండి లేకపోతే లేదని అవమానపరిచి బస్సులను ఆడవారిని ఎక్కనియ్యకుండా ఏం చేస్తారో చేసుకోండి అని యాదగిరిగుట్ట డిపో ఆర్టీసీ డ్రైవర్ ఆడవాళ్ళని అవమానపరిచే విధంగా మాట్లాడడంతో ఆడవారు చాలా బాధపడుతున్నారు ఇది ప్రభుత్వం ఇవ్వడం తప్పు లేకపోతే ఆర్టీసీ వారు చేయడం తప్పు. ఒక వైపు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మరో వైపు మహిళామణులకు అవమానాలు.

## డిగ్రీ కళాశాలకు స్వర్ణపతక విరాళం


**అందజేసిన ప్రముఖ సాఫ్వేర్ బెల్లి నాగరాజు యాదవ్**



**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 5** విద్యార్థులలో ప్రతిభావంతులను మరింత ప్రోత్సహిస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల టాపర్ కు ప్రతిఏటా స్వర్ణపతకం అందించేందుకై ప్రముఖ సాఫ్ట్ వేర్ ఇంజనీర్,యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్ ఒక లక్షా ఇరవై ఐదువేల రూపాయిల నగదును విరాళం ఇచ్చారని కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య తెలిపారు. స్వయం కృషితో ఉన్నత విద్యనభ్యసించి దేశవిదేశాల్లో సాఫ్ట్ వేర్ రంగంలో ఇంజనీర్ గా సేవలందిస్తున్న నాగరాజు యాదవ్ శాలిగౌరారం మండలం వంగమర్తి వాస్తవ్యులు. నకిరేకల్ ప్రాంతంలో పుట్టిపెరిగిన తాను ఈ ప్రాంతం ఋణం తీర్చుకునేందుకు డిగ్రీ కళాశాలలో గోల్డ్ మెడల్ ఏర్పరచడమే సముచితంగా భావించారని, లక్షా ఇరవై ఐదువేల రూపాయిల శాశ్వత డిపాజిట్ పైన వచ్చే వడ్డీతో ప్రతిసంవత్సర ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ టాపర్ కు తమ తల్లి దండ్రులు బెల్లి లింగమ్మ గంగయ్యల పేరు మీ దగోల్డ్ మెడల్ బహూకరించాలని నాగరాజు యాదవ్ సంకల్పించినట్టు ప్రధానాచార్యులు చెప్పారు.ఇట్టి ఈ స్వర్ణపతక నిధిని ఈ రోజు నాగరాజు యాదవ్ కళాశాల ఎస్ బి ఐ బ్యాంకు ఖాతాలో జమచేశారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు నాగరాజు యాదవ్ ను అభినందిస్తూ డిగ్రీ కళాశాలలో బడుగుబలహీన వర్గాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. స్వర్ణ పతకాల ఏర్పాటు విద్యార్థుల్లో పోటీని పెంచి ప్రతిభ వెలికితీతకు దోహదపడగలని, డా. బిఆర్ అంబేద్కర్ పే బ్యాక్ టు సొసైటీ నినాదాన్ని అందుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వర్ణపతక విరాళం అందించిన బెల్లి నాగరాజును స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం,ప్రజాప్రతినిధులు,పట్ట ణప్రముఖులు, తల్లి దండ్రులు,విద్యార్థి సంఘాలు, కళాశాల డోనర్స్ కమిటీ,సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## జిల్లా కమిటీ సభ్యులుగా మూడవసారి ఎన్నికైన బొజ్జ చిన్నవెంకులు

*కేతేపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలంలోని ఇనుపాముల రాయపురం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకుడు బొజ్జ చిన్నవెంకులు మిర్యాలగూడలో జరిగిన సిపిఎం పార్టీ 21వ జిల్లా మహాసభల్లో జిల్లా కమిటీ సభ్యులుగా మూడవసారి ఎన్నికైనారు. ఈ సందర్భంగా చిన్నవెంకులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## వెంకట నర్సింహారెడ్డి కి ఘన నివాళులు

*చిట్యాల, డిసెంబర్ 5, ప్రభతవార్త*



సీపీఎం సీనియర్ నాయకుడు మల్లు వెంకట నర్సింహ రెడ్డి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శ ప్రాయమని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. గురువారం మల్లు వెంకట నర్సింహ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, మాదరగోని వెంకన్న, చొప్పరి సంధ్యారాణి, చొప్పరి మల్లేశం, పాలమాకుల అర్జున్, గుడిసె లక్ష్మినారాయణ, చిర్రబోయిన గట్టయ్య తదితరులు ఉన్నారు.

# సమస్యలకు నిలయాలుగా గురుకుల పాఠశాలలు

**బిఆర్ఎస్వి గురుకుల బాట కార్యక్రమం నకిరేకల్ నియోజకవర్గం**

*కేతేపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త:*

బిఆర్ఎస్వి ప్రభుత్వం విలువందిన గురుకులాలు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో సతమతమవుతున్నాయని బిఆర్ఎస్వి గురుకుల బాట ఇంచార్జి కడారి స్వామి యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున, కట్టా శ్రీనివాసులు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో కేతేపల్లి మండలం లోని మహాత్మజ్యోతిబా పూలే గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో బిఆర్ఎస్వి బృందం సందర్శించింది. గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మూసి ప్రాజెక్టులోని జ్యోతిబాపూలే గురుకులకు ప్రహరీ గోడ లేదని విద్యార్థులకు నాణ్యమైన ఆహారం రావట్లేదని రోజువారి మెను ప్రకారం అనుసరించట్లేదని చలికాలంలో విద్యార్థులకు దుప్పట్లు వెలబోసుకున్నారు. అదేవిధంగా హాస్టల్లో త్రాగునీరు సదుపాయం లేదని ఇప్పటి వరకు బూట్లు కూడా ఇవ్వలేదని తమ సమస్యలు చెప్పారు. మరుగు దొడ్ల సదుపాయాలు సరిగ్గా లేక బయటికి వెళ్ళవలసి వస్తుందని పాములు, తేళ్ళు వస్తున్నాయని వాపోయారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని



హెచ్చరిస్తూ ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగాన్ని కలిసి విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున, కట్ట శ్రీనివాస్, గాదె శివ బిఆర్ఎస్వి నాయకులు నోముల శంకర్ యాదవ్, వంటల చేతన్ కుమార్, సాయి కళ్యాణ్, గుడుగుంట్ల వెంకన్న, జానపాటి వెంకన్న, మిథున్, ప్రసాద్, సాయి, సింగరి శివ యాదవ్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మల్టీ జోన్॥ ఐజి శ్రీ సత్యనారాయణ





నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 5

ఈ నెల 7న నల్లగొండ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ శంకుస్థాపనలకు వస్తున్న నేపథ్యంలో మల్టీ జోన్॥ ఐజి శ్రీ సత్య నారాయణ బ్రాహ్మణ వెల్లంల, యన్.జి కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, మెడికల్ కళాశాల వద్ద సభా ప్రాంగణం పరిశీలించి భద్రతా దృష్ట్యా ఎలాంటి వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సభకు వచ్చే ప్రజలకు, వి. ఐ.లకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు,ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు పటిష్ట బందోబస్తు తదితర భద్రతా ఏర్పాట్లు పై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఐ.జి వెంట అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్పి డీఎస్పీ రమేష్,నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి, ఎస్బి సిఐ రాఘవరావు,చిట్యాల సిఐ నాగరాజు నల్లగొండ రూరల్ యస్. ఐ సైదా బాబు ఉన్నారు.



## సాగర్ పర్యాటక కేంద్రానికి 100 కోట్ల నిధులు విడుదల చేయాలి:

ఎంపీ రఘువీర్



**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 5:** నాగార్జునసాగర్ పర్యాటక కేంద్రానికి 100 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని కోరుతూ కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శకావత్ కు నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కొందూరు రఘువీర్ రెడ్డి గురువారం ఢిల్లీలో కలిసి వినతి పత్రం అందజేశారు. నల్గొండ జిల్లాలోని పర్యాటక కేంద్రాలైన పానగల్, రాచకొండ, దేవరకొండ ఖిల్లాలకు కూడా టూరిజం డెవలప్మెంట్ కింద ప్రత్యేక నిధులు విడుదల చేయాలని వినతిపత్రంలో కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి త్వరలోనే నిధులు విడుదల చేస్తామనినల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డికి హామీ ఇచ్చారు.

## ఆశలకు పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి జాబ్ చార్ట్ ప్రకారమే పనులు చేయించాలి

బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు ప్రభాకర్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 5** తెలిగిగే రాష్ట్ర ఉపాధ్యక్షుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ఆశా వర్కర్ల సంఘం నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు సిలివేరు ప్రభాకర్ మాట్లాడుతూ ఆశ వర్కర్లకి గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న లెప్రసి సర్వే, పల్స్ పోలియో టిబి సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (తెలిగిగే అనుబంధ) సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా దీలీ బీవీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలిగిగే రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ ఆశా వర్కర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు సింగం రేణుక మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు ఇవ్వకుండానే మళ్లీ సర్వే చేయాలని చెప్పడం సరికాదని, సర్వే కు ఉపయోగించే రిజిస్టర్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ చార్ట్ లో లేని పనులను ఆశ వర్కర్లచే వైద్యాధికారులు చేపిస్తున్నారని తక్షణమే వాటిని నిలిపివేయాలని, సబ్ సెంటర్ డ్యూటీలు ఆశాల పరిధిలో లేకపోయినా ఒకవైపు డ్యూటీలు వేసి మరోవైపు సర్వేలు చేయాలని, ఫీల్డ్ లో ఉండాలని చెప్పటం వల్ల మానసిక పని ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. సబ్ సెంటర్ డ్యూటీ లు తమ పరిధిలోకి రాదని తేల్చి చెప్పిన ఆశా వర్కర్లకు జీతాలు చేయడం లేదని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ఇది ఇలానే మళ్లీ పునరావతమైతే దీలీ బీవీ ఆఫీసు ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశాలు తి భారతమ్మ,ధనమ్మ, పుష్పలత, లలిత, గీత, జానకి, యశోద, అనసూయ, ఆరీఫా బేగం, బి వెంకటమ్మ, రీ అనసూయ, వసంత, సునీత, పద్మ, మంజుల, కళ, మారమ్మ, ప్రభావతి, రీ. పద్మ, నాగమణి, మీనమ్మ, వి. పద్మ, తి దనమ్మ, యాదమ్మ, సూజాత, ధనలక్ష్మి, చంద్రకళ, సైదమ్మ, మంజుల, రేణుక, అనురాధ, స్వప్న, జ్యోతి, అనిత, సావిత్రి, ్రపద్మ, బి జ్యోతి, ద్వాలి, ఉద్యమ శ్రారి, శారద, జ్యోతి, సుజాత, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్ సమస్యలను పరిష్కరించాలని వినతి

కొండమల్లేపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :



గ్రామాలలో ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి నేనావత్ లక్ష్మీ దాస్ నాయక్ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు హైదరాబాద్ తమ స్వగృహంలో కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని గాజీ నగర్ నుండి చింతచెట్టు తండాకు ప్రజల ఇబ్బందుల మేరకు బీటీ రోడ్ సౌకర్యం కల్పించాలని, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వలన డ్రైనేజీ నీళ్లు ఎక్కడికక్కడే పేరుకు పోతున్నాయని వెంటనే అధికారులతో సంప్రదించి ఉమ్మడి గాజీ నగర్ గ్రామ పంచాయతీ సమస్యలను తీర్చాలన్నారు.అలాగే బాపూజీ నగర్ లో బస్టాప్ లేకపోవడంతో బాపూజీ నగర్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆర్టీసీ అధికారులతో సంప్రదించి బాపూజీ నగర్ కు రిక్వెస్ట్ బస్ స్టాప్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు.బాపూజీ నగర్ లో డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు నేతాళ్ల రాంబాబు యాదవ్, కాంగ్రెస్ యువ నాయకుడు పసుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

కొండమల్లేపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో బుధవారం రోజున వెలువడిన యువజన కాంగ్రెస్ ఫలితాలలో దేవరకొండ నియోజకవర్గం పరిధిలో గల కొండమల్లేపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా మూడావత్ మంగ్యా నాయక్ నియామకం అయ్యారు. అనంతరం దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ నూతన అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యేకుల అనిత సురేష్ లనుశాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువజన కాంగ్రెస్ విభాగం ఎంతో కృషి చేసిందని, కష్టపడిన ప్రతి ఒక్కరికి అవకాశం అందించడానికి తమ సహాయసహకారాలుఉంటాయని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్ళడానికి యువజన కాంగ్రెస్ శక్తి వంచన లేకుండా కృషి చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, యేకుల సురేష్, ఎరుకొండ రాము, యువజన కాంగ్రెస్ నాయకులు పిల్లి కృష్ణ, రామావత్ రమేష్ బాబు, చేపూరి కార్తీక్, పెద్దిశెట్టి మహేందర్,యం.డి ఖదీర్, రామావత్ సేవా నాయక్, ఇస్లావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా నేనావత్ పాండు నాయక్



**దేవరకొండ, ప్రభాత వార్త, డిసెంబర్ 05:** యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. దేవరకొండ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కట్ట కొమ్ము తండా కు చెందిన నేనావత్ పాండు నాయక్ జరిగిన ఎన్నికలలో విజయం సాధించారు. గత కొన్ని నెలలుగా ఈ ఎన్నికలు పోటాపోటీగా సాగాయి. అంతర్జాలం ద్వారా ఓటింగ్ ప్రక్రియ చేపట్టారు. గెలుపొందిన పాండు నాయక్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగ నున్నారు. తన గెలుపునకు కారణమైన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకంతో బాధ్యత యుతంగా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పాండు నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .

## గాదగోని అండాలు మృతికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి సంతాపం



**కట్టంగూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త** మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన గాదగోని అండాలు ఇటీవల మృతి చెందారు. గురువారం జరిగిన అండాలు దశదినకర్మకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి, కుటుంబ సభ్యులను పరా మర్శించారు. మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య వెంట కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, మాజీ యంపిపి ఉపాధ్యక్షులు గడుసు కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు గాదగోని రామలింగయ్య గౌడ్, పాదూరి శిశుపాల్ రెడ్డి , ముస్కు మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**కట్టంగూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త** కట్టంగూర్ పట్టణంలోని యంయస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వంగూరి నాగరాజు కూతురి నూతన పట్టు వస్త్ర మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జడ్పిటిసి తరాల బలరామ్, పోల్నాయి లింగారెడ్డి, పలువురు బి.ఆర్.యస్. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు దుస్తుల పంపిణీ

*బీబీనగర్ డిసెంబర్ 5, (ప్రభాతవార్త):*

మండలంలోని కొండమడుగు అంగన్వాడి 1 సెంటర్ లో పిల్లలకు



యూనిఫామ్స్ ను అంగన్వాడి టీచర్ ఏ శోభారాణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలందరూ ఒకే విధమైన యూనిఫామ్ ధరించడం వల్ల పిల్లల మనసులో ఎలాంటి తారతమ్యం లేకుండా ఒకే విధంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా పద్మ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు

*బీబీనగర్ డిసెంబర్ 5, (ప్రభాతవార్త):*

బీబీనగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆయన నివాస గృహంలో కలిశారు. నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి



ఎమ్మెల్యేగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజాసేవలో మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గద్దం బాలకృష్ణ గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, జనరల్ సెక్రెటరీ లు సోమశివ, అరిగె శ్రీధర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు దేశం విజయ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వరగంటి సాయినాథ్, ధారబోయిన వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నిఖిల్ రెడ్డి

*బీబీనగర్ డిసెంబర్ 5, (ప్రభాతవార్త):*

యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొలను నిఖిల్ రెడ్డి మండల అధ్యక్షునిగా గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో అవకాశం కల్పించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా తోడ్పడతానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గోలి పింగల్ రెడ్డి, గద్దం బాలకృష్ణ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ సభ్యులకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు



## సీనియర్ సిపిఐ కామ్రేడ్ మృతి

*ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 5 (ప్రభాతవార్త):*

మండలంలోని పల్లేర్ల గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సీనియర్ నాయకులు కామ్రేడ్ చాడ స్వామి మృతి చెందారు.ఆయన పార్థివ దేహం పై ఎర్రజెండ గప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు సోలిపురం లింగారెడ్డి,జక్క దయాకర్ రెడ్డి,గుర్రం రాజమణి,బొబ్బల్ లాల్ రెడ్డి,గ్రామ శాఖ కార్యదర్శి అంబోజీ రాములు,దుర్గపతి నరసయ్య,గోపనపోయిన గోపాల్,రాపోలు స్వామి, కంబాలపల్లి కిష్టయ్య,తండా స్వామి తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షునిగా నిఖిల్ రెడ్డి

*బీబీనగర్ డిసెంబర్ 5, (ప్రభాతవార్త):*

యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన బద్దం వాసుదేవ రెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షునిగా గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో అవకాశం కల్పించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయన నివాస గృహంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా తోడ్పడతానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గోలి పింగల్ రెడ్డి, గద్దం బాలకృష్ణ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ సభ్యులకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

*ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 5 (ప్రభాతవార్త):*

మండలంలోని కూరెళ్ళ గ్రామానికి చెందిన కస్తూరి.సహదేవు కు గురువారం సీఎం సహాయ నిధి కింద మంజూరు చేసిన 25 వేల



రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బాషబోయిన .పాపయ్య ,గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన. సత్యనారాయణ, నాయకులు బెజ్జంకి భిక్షం ,లింగం, సోమయ్య,సిపిఐ నాయకులు ఉప్పల ముత్యాలు, మరుపాక వెంకటేష్, సాగర్ రెడ్డి, రాములు జన్నయ్య, నరసింహ ,వెంకటయ్య, సర్వయ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీల నిర్వహణపై అవగాహన:

*ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 05 (ప్రభాత వార్త):*

సీఎం కప్ పోటీల నిర్వహణ పై గురువారం ఎంపీడీఓ రాములు నాయక్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారి కొత్త మహదేవరెడ్డి, సూపరింటెంట్ ఎలిమినేటి. లోకేశ్వర రెడ్డి, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు సమావేశాన్ని నిర్వహించారు. ఎంపిడిఒ రాములు నాయక్ మాట్లాడుతూ సీఎం కప్ 2024 ఈ నెల 7వ 8వ తేదీన గ్రామ స్థాయిలో మరియు 9, 10 వ 11 వ తేదీలలో మండల స్థాయిలో క్రీడలు నిర్వహించాలన్నారు.క్రీడాకారుల ఎంపిక ఆన్లైన్లో నమోదు చేసుకునే విధానము క్రీడ నిర్వహణ పై అవగాహన కల్పించారు.






## ఘనంగా పూర్ణ చారి పదునెట్టంబడి మహా పడిపూజ మహోత్సవం

*బీబీనగర్ డిసెంబర్ 5, (ప్రభాతవార్త):*

మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన శివకోటి పూర్ణాచారి గురు స్వామి పదునెట్టాంబడి పడిపూజ మహా ఉత్సవం గురువారం గూడూరు



గ్రామపంచాయతీ ఆవరణలో రమణ గురుస్వామి శుక్లాం చారి గురు స్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పడిపూజ నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి పడి వెలిగించారు. అంతకు ముందు అయ్యప్ప స్వామి తో పాటు పూర్ణాచార్యుని గ్రామంలో అయ్యప్ప స్వామి శరణు ఘోష పేటతుల్లి నడుమ ఊరేగిస్తూ పూజా కార్యక్రమానికి తీసుకొచ్చారు. భక్తులకు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సన్నిధానం గురు స్వాములు, ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, గూడూరు అయ్యప్ప సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం:

*ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 05 (ప్రభాత వార్త :*

మండలంలోని కూరెళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కస్తూరి. ముత్యాల కృష్ణ అకాల మరణాన్ని చింతిస్తూ గురువారం వారి కుటుంబానికి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 25 వేల రూపాయలు



ఆర్థిక సాయం అందజేశారు.అలాగే మారుపాక ఉప్పలయ్య మృతి చెందగా వారి కుటుంబానికి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారం తో భాషబోయిన.ఉప్పలయ్య తాజా మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు రూ .5 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల.స్వామి గౌడ్, జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ ఉప్పల.నరసింహ,కూరెళ్ళ.రమేష్ సిపిఐ జిల్లా నాయకుడు ఉప్పల ముత్యాలు,బి ఆర్ ఎస్ గ్రామ కార్యదర్శి గద్దం.సురేష్, విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరెళ్ల . మణికుమార్, మండల నాయకులు భాషబోయిన. యాదమల్లయ్య,భాషబోయిన .ఐలయ్య, మారుపాక. ముత్తయ్య, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు తుమ్మలగూడెం.సాయి కిరణ్,నాయకులు ఎరుకల.సోమయ్య ,మోతె నందా రెడ్డి,కంబాలపెల్లి .రాములు, భాష బోయిన.పాండు,బుర్ర.జహంగీర్ ,బుర్ర.రాములు, మారుపాక .పరశు రాములు,పొన్నం .మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ నేల దినోత్సవ వేడుకలు

*అడ్డగూడూరు, డిసెంబర్ 5 (ప్రభాతవార్త):*

ప్రపంచ నేల దినోత్సవం పురస్కరించుకుని గురువారం పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు నేల సంరక్షణ,మృత్తికా పరీక్ష ఫలితాల ఆధారంగా సూక్ష్మ ఎరువుల వాడకంపై వ్యవసాయ అధికారి పాండురంగా చారి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు దయాకర్, నవనీత తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై అవగాహన కలిగియుండాలి

### -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

*మిర్యాలగూడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త*

బాలల హక్కులపై తల్లిదండ్రులు అవగాహన కలిగియుండాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని దుబ్బతండా ఎంజెపిటి బిసి సంక్షేమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలోఅమె పాల్గొని బాలల హక్కుల గురించి వివరించారు. బాల్య వివాహాలు, బాలికల పట్ల సేఫ్‌టచ్ అన్ సేఫ్ టచ్ గురించి బాలికలతో పాటు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకు తెలిపి రక్షణ పొందాలన్నారు. అదే విధంగచదువు ప్రాముఖ్యత వ్యక్తి గత పరిసరాల పరిశుభ్రత సమతుల పౌష్టికాహారం ప్రాముఖ్యతను తెలిపారు. అనంతరం బాలికలు ఎదుర్కొనే సమస్యలపైవ్యాసరచన పోటీలు నిర్వహించి



బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత ప్రతినిధి శ్రీదేవి, ప్రిన్సిపల్ ఉమాదేవి,టీచర్లు నస్రీన్, అజీత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నజీమాబేగం, రాధిక, వాణి, సుశీల, హేమాదేవి, పద్మ, బిసి కవిత, అంగన్‌వాడీటీచర్ సక్కు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### -సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మంగారెడ్డి

*మిర్యాలగూడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త*



పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి అనాన్నరు. గురువారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన జిల్లా మహాసభలలో రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అయన తెలిపారు. గతంలోరైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శిగా చేసినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మంగారెడ్డి నియామకంపట్ల సిపిఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం మెనూను పాటించాలి:

*త్రిపురారం. ప్రభాతవార్త:*



గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం మెనూ ను పాటించి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని మండల వైద్యాధికారి డాక్టర్ రామావత్ శంకర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని ఎస్టీమినీ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వంటగది, బియ్యము తదితర నిత్యవసర వస్తువులతో పాటు పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు నిర్వాహకులు అందిస్తున్న భోజనము, కూరలను పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భోజనాలకు పోషక విలువలతో ఉన్న పౌష్టికాహారంఅందించేందుకునాణ్యమైన బియ్యంతో పాటు, నాణ్యత ప్రమాణాలతో కూడిన నిత్యవసర వంట సరుకులను, కూరగాయలను సు చి, శుభ్రతతోఉండేలా చూడాలన్నారు. అదేవిధంగా విద్యార్థినిల వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాతంగి వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి, వైద్య ఆరోగ్య సిబ్బంది లీలావతి, ఉపాధ్యాయునిలు తదితరులున్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండలంలోని కంప సాగర్ గ్రామానికి చెందిన గోరంట్ల వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు కొండ భాస్కర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి దశదినకర్మ ఖర్చులనిమిత్తం రూ 5,000/ ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మైనం మట్టయ్య, గోపయ్య, ఉపయ్య, నాగరాజు, కోటయ్య, వెంకన్న, కరుణాకర్ నాగేందర్, నాగయ్య, రవి, భిక్షం, ఓంకారం తదితరులున్నారు.



## అఖిల భారత అయ్యప్పదర్మ ప్రచారసభ ఆద్వర్యంలో గిరిప్రదక్షిణ.

*తిరుమలగిరి డిసెంబర్ 5 ప్రభాతవార్త.*



అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో ఈనెల 11న బుధవారం రోజు ఉదయం 6గం,లోనుండి యాదగిరి లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం గిరి ప్రదక్షిణం ఉంటుందని రాష్ట్ర ఈసీమెంబర్ భాస్కరాచారి తెలిపారు. ఉదయం 730నుండి 845 స్వామి వారి ఆలయగర్భగుడి దర్శనం కలదు కావున చుట్టు పక్కల పరిసర ప్రాంతాల అయ్యప్ప స్వాములు శివ స్వాములు హనుమాన్ స్వాములు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

## యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా కుమార్

న *తిరుమలగిరి డిసెంబర్ 5 ప్రభాతవార్త.*



తెలంగాణా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో సూర్యాపేట జిల్లా జనరల్ సెక్రటరీ గా భూక్య కుమార్ ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో కుమార్కు అత్యధిక కోట్లు రావడంతో ఆయన ఎన్నికయ్యారు కుమార్ మాట్లాడుతూ నాకు ఓట్లు వేసి గె లిపి ంచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు. తెలిపారు కాంగ్రె స్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకలు జనాలల్లో తీసుకోపోయి మరింత అభివృద్ధి జరిగే విధంగా కృషి చేస్తా అని భూక్యా కుమార్ కుమార్ తెలిపారు

## సమగ్ర శిక్షా ఉద్యోగల సమస్యలు పరిష్కారించాలి

*కొత్తగూడ డిసెంబర్ 5 ప్రభాత వార్త*

: సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఈ నెల 6, 7న రిలే నిరాహార దీక్ష చేపడుతున్నట్లు.. కొత్తగూడ ఎంఈఓ గుమ్మడి లక్ష్మి నారాయణ కు ఉద్యోగులు దీక్ష పత్రం అందజేశారు. ఏళ్ల కాలంగా చాలి చాలని వేతనాలతో పని చేస్తగున్నట్లు వాపోయారు. గతేడాది ముఖ్య మంత్రి శీశీతి ఉద్యోగులకు ఇచ్చిన హామీ నేరవేర్చలని కోరారు. ఈ రెండు రోజుల్లో ప్రభుత్వం నుంచి అనుకూల స్పందన రాకుంటే ఈ నెల 9 నుంచి సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డి టి ఎఫ్ ఓ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు న్ భాస్కర్, సి ఆర్ పి లు ఉపేందర్, గిరిబాబు, వెంకన్న, అశోక్, ।నిశిశి జామున, మెసెంజర్ రమేష్ పాల్గొన్నారు






## సేంద్రియ సాగును ప్రోత్సహించాలి

### -మిర్యాలగూడ ఎడిఏ నాగమణి

*మిర్యాలగూడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త*



వరి సాగులో సేంద్రియ పద్దతులను పాటించి, భూసారంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని మిర్యాలగూడ ఏడిఎ పోరెడ్డి నాగమణిఅన్నారు. ప్రపంచ నేల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో అమె మాట్లాడుతూ ప్రతి రైతు విధిగా భూసార పరీక్షలు చేయించుకొని అందుకనుగుణంగా పచ్చి రొట్టె ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులువినియోగించుకోవచ్చన్నారు. వ్యవసాయ అధికారుల సూచన మేరకు పంటలను సాగు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడిఉందని, అందులో భాగంగానే సన్న రకం ధాన్యానికి భోనస్ అందిస్తుందన్నారు. రైతులు వరి పంట కోసిన తర్వాత వరి మొదళ్లు కాల్చవద్దని, కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మండల వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్, ఎస్‌టిఎల్‌ఓ అర్చన, ఏఈఓలు రమేష్‌నాయక్, షఫీ, అఫ్రీన్, గోపి, రమ్య, రైతులు మోహన్‌రెడ్డి, రాఘవరెడ్డి, వెంకన్న, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా అజారుద్దీన్

*మిర్యాలగూడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త*



మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన అజారుద్దీన్ రెండోసారి ఎన్నికయ్యారు. గురు వారం విడుదల చేసినయూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల్లో 1743 ఓట్లు సాధించినట్లు పేర్కొన్నారు. అనంతరం అజారుద్దీన్ మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిననల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్‌లతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులకు కొత్తగా ఎన్నికైన ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విఎన్ అశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### -సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యుడు మల్లేష్

*మిర్యాలగూడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త*

విఎన్ అశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ కోరారు. మల్లు వెంకటనర్సింహ్మారెడ్డి 20వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో విఎన్ చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎర్రజెండా నిర్మాణానికి అయన విశేషకృషి చేశారన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, జిల్లా కమిటి సభ్యులుఅయూబ్, పాదూరి శశిధర్‌రెడ్డి, రెమడాల పరుశురాములు, నాయకులు రామ్మూర్తి, అరుణ, గోవర్ధన, వాడపల్లి రమేష్, లక్ష్మినారాయణ, హరిబాబు,పఠాని శ్రీను, చారి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక గురుకులాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి

*తుంగతుర్తి. డిసెంబర్ 5 ప్రభాతవార్త*

ప్రభుత్వ గురుకుల లో ఉన్న సమస్యలను కప్పిపుచ్చుకోవడానికి తమనుఅడుగడుగునా అడ్డుకుంటున్నారని బి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురుకులాల బాట చేపట్టినట్లు టిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ. టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ సిగ వెంకటేష్ గౌడ్. కల్లెట్ల పల్లి శోభన్ లు అన్నారు గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్వి రాష్ట్ర బృందం పరిశీలించేందుకు రాగా ముందుగానే విషయం తెలుసుకున్న గురుకుల పాఠశాల యాజమాన్యం పాఠశాలగేట్లు మూసివేసి తాళాలు వేశారు.ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు లోపటకి రావడానికి వీలు లేదని. ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరి అని ప్రిన్సిపాల్ తేల్చి చెప్పారు దీంతో వీరు పాఠశాల గేటు ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహాల్లో నెలకొని ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని అనుకుంటే అడుగడుగునా పోలీసులతో మమ్మల్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు రాష్ట్రంలో చాలా.గురుకుల బాలుర పాఠశాలకు ప్రహరీ సరిగ్గా లేదని, విద్యార్థులు పడుకోవడానికి వసతులు, మరుగుదొడ్లు సక్రమంగా లేవని, తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక



గురుకులాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. నిర్వహణ లోపంతో 11 నెలల్లో 48 మంది విద్యార్థులు మృత్యువాత పడ్డారని తెలిపారు.కేసీఆర్ పాలనలో 300 ఉన్న గురుకులాలను 1000 కి పెంచి అన్ని వసతులు, సదుపాయలు కల్పించి నాణ్యమైన భోజనం అందించారని చెప్పారు. ఇప్పటికైనా గురుకులాల పై ఉమ్మడి జిల్లా మంత్రులు, తుంగతుర్తి శాసనసభ్యుడు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య,,నియోజకవర్గ అధ్యక్షుడు గునిగంటి సంతోష్, వడ్డేపల్లి సందీప్, వేల్పు కొండ రామకృష్ణ, మెండే సురేష్, గోపగాని శ్రీనివాస్, వెంకన్న,ఉప్పుల నాగమల్లు, వెంకటేష్, మల్లికార్జున్, మట్టి పల్లి వెంకట్, పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## రైతు వేదికలో ప్రపంచ నేల దినోత్సవం కార్యక్రమాలు

*తిరుమలగిరి డిసెంబర్ 5 ప్రభావత వార్త.*

తిరుమలగిరి మండలంలోనితొండ రైతు వేదికలో ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం నిరన్వహి ంచడం ఘ నంగా నిర్వ హించారు. మండల వ్యవసాయ అధికారి నాగే శ్వంనరావు ప్రజలకు ఈ కార్యక్రమంలో భాగంగా మట్టి నమూనాను ఎలా సేకరించాలి మట్టి యొక్క ఉపయోగాలు మరియు మట్టిని ఏ విధంగా మనము కాపాడుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకట్ రెడ్డి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఎస్సై మెతుకు వీరన్న

*మద్దిరాల/ డిసెంబర్ 5: ప్రభాతవార్త :*



అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వీరన్న తెలిపారు. గురువారం నాడు మండలంలోని జి కొత్తపల్లి గ్రామానికి చెందిన పులిగిల్ల లింగయ్య తండ్రి మల్లయ్య తన ట్రాక్టర్ తో జి కొత్తపల్లి చివరలోని పాలేరు వాగు నుండి అనుమతి లేకుండా జి కొత్తపల్లి నుండి మద్దిరాల గ్రామానికి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న గా ముకుందపురం గ్రామ చివరలో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు

## సమ్మెను విజయవంతం చేయాలి

*మోతె.. డిసెంబర్5 ప్రభాతవార్త..*



సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల సమ్మె లో భాగంగా గురువారం మండలంలోని అన్ని విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు మండల విద్యాధికారి కె గోపాల్ రావు సమ్మె పత్రం అందజేశారు. ఈనెల 10వ తారీకు నుండి మొదలవుతుందని, 6, 7, 9 తేదీలలో నిరసన దీక్షలు జరుగుతాయని వారు తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగస్తులందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం.

*.మోతె.. డిసెంబర్ 5 ప్రభాతవార్త*



..ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం ైన ఘటన మండలంలోని రాఘవ పురం ఎక్స్ రోడ్డు గ్రామం లో గురువారం జరిగింది. బాధితుడు బానోత్ రవి తెలిపిన వివరాల ప్రకారం పశువుల దానకోసం రోడ్డు పక్కనే గడ్డివాము పెట్టనన్నారు. సమీపంలో వరి కోయకాలు కు నిప్పంటుకొని నిల్వ ఉంచిన సుమారు 300ల గడ్డి మోపులు పూర్తిగా దగ్ధమయ్యాయని వాపోయారు. దీంతో 20వేల నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

## అయ్యప్పల పడిపూజ

*మోతె.. డిసెంబర్ 5 ప్రభాతవార్త.*

.మండలం పరిధిలోని సిరికొండ గ్రామంలో అయ్యప్ప స్వాముల పడిపూజ కార్యక్రమం అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వాములు, ఎంతో నిష్టతో పూజా కార్య క్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప లు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నర్సిరెడ్డి ,కళింగ రెడ్డి ,గోవింద గురుస్వామి శ్రీను ,వెంకన్న, తదితర స్వాములు పాల్గొన్నారు

## మాజీ మంత్రులు హరీష్ రావు.. జగదీష్ రెడ్డిల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నం

*తుంగతుర్తి. డిసెంబర్.5. ప్రభాతవార్త*



రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్బంధ పాలన సాగిస్తుందని ప్రతిపక్ష పార్టీ నాయకులు మాజీ మంత్రులు హరీష్ రావు,జగదీశ్వర్ రెడ్డిలను గురువారంపోలీసులు అరెస్టు నిరసిస్తూ తుంగతుర్తి టిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ గారి అడుగుజాడలో నడిచి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకుల ను అరెస్ట్ చేయడం ఏమమైన చర్య అని అన్నారు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మీద అక్రమ కేసు పెడితే వారిని పరామర్శించడానికి సంఘీభావం గా వారి ఇంటికి వెళుతున్న మాజీ మంత్రులను. ఎమ్మెల్యేలను.ఎమ్మెల్సీలను. అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమేనని అన్నారు ఈ సమావేశంలో మాజీ సర్పంచులు లకావత్ యాకు నాయక్. కుంటపల్లి సుధాకర్. రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నిక

*తిరులగిరి డిసెంబర్ 5 ప్రభాతవార్త.*

యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో తిరుమలగిరి మండల అధ్యక్ష పదవి పోటీలో రెండవ స్థానంలో నిలిచి మండల ఉపాధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా తుంగతుర్తి ఎంఎల్ఏ మందుల సామేలును గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు ఉపాధ్యక్షుడు వంశీ మాట్లాడుతూ నాపై నమ్మకనంతో నన్ను యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు యూత్ కాంగ్రెస్ నాయకులకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు



## సిసిఐ పత్తి కొనుగోలు కొనుగోలు కేంద్రాలు మూడు రోజులు సెలవు

*తిరుమలగిరి డిసెంబర్ 5 ప్రభాతవార్త.*

సమస్త రైతు సోదరులకు తెలియజేయునది తిరుమలగిరి మార్కెట్ పరిధిలోగల సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల మిల్లుల లో కొనుగోలు చేసిన పత్తి నిలువలు అత్యధికంగా పేరుకుపోయినందున రైతులు తాము తెచ్చే పత్తి ఎగుమతులు దిగుమతులు దృష్ట్యా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున కొనుగోడు కేంద్రాలకు మూడు రోజులపాటు శుక్రవారం శనివారం ఆదివారం వరుసగా ఈ మూడు రోజులు పత్తి కొనుగోలు కేంద్రాలు సెలవులు ఉన్నది కావున ఇట్టి విషయాన్ని రైతు సోదరులు గమనించి పత్తి మిల్లుల దగ్గరికి ఎలాంటి పత్తిని తీసుకురాకూడదు కావున గమనించగలరు. మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ కోరారు ఇట్టి విషయాన్ని పత్తి రైతులు గమనించాలని తెలియజేస్తున్నాము.

## ఆటోల బంద్ ను జయప్రదం చేయండి

ప్రభాతవార్త, సూర్యాపేట రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆటో యూనియన్ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7 తేదీన తలపెట్టిన రాష్ట్ర ఆటో ల బంద్ ను విజయ వంతం చేయాలని సూర్యాపేట ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కుర్రి సైదులు ప్రధాన కార్యదర్శి అహ్మద్ లు తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఈనెల 7న తలపెట్టిన బంధ్ కు సంబంధించిన పోస్టర్ ను ఆటో యూనియన్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆటో కార్మికుల కు ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తికావస్తున్న ఇప్పటిదాకా ఎటువంటి హామీలు నెరవేర్చలేదన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడంతో ఆటో డ్రైవర్ల కు జీవనోపాధి కరువైందన్నారు. ఆటోలు నడుపుతున్న మాకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల కిరాయిలు లేక ఫైనాన్స్ లు కట్టుకోలేక వందలాది ఆటో డ్రైవర్లు ఆత్మ హత్య చేసుకుంటున్నారని ఆవేద వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహా లక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేసినందుకు ఆటో డ్రైవర్ల జీవనోపాధికి ఏడాది కి 15 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, హైదరాబాద్ నగరంలో ఆటో కొత్త పర్మిట్ లు ఇవ్వాలన్నారు. ఇప్పుడు ఇస్తున్న ఐదు లక్షల ప్రమాద భీమా బదులుగా పది లక్షలు ఇవ్వాలన్నారు. ఆటో కార్మికులు సహజ మరణానికి సైతం ఈ భీమా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులతో త్వరగా సంప్రదింపులు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిచో ఈనెల 7న తలపెట్టిన బంద్ ను పెద్ద ఎత్తున ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు గుండె వెంకన్న,ఖుషి వెంకన్న పోతరబోయి న శ్రీనివాస్, బొడ్డు సురేష్, కరుణాకర్, రాపర్తి రాజు, ఎండి అహ్మద్,మధు,సోమగాని బిక్షపతి, డి మార్ట్ అడ్డా సభ్యులు, అన్ని అడ్డాల ఆటో కార్మికులు పాల్గొన్నారు.



# శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ చట్ట భద్రత కల్పించాలి

*..ఆలేరు డిసెంబర్ 5 ప్రభాతవార్త*



శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ చట్ట భద్రత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూషి మహేష్ అన్నారు గురువారం ఆలేరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మేడి పాపయ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశానుసారం బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్గీకరణ తక్షణమే చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ కూరెళ్ళ రమేష్ మాదిగ, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జీ బొట్ల శ్రీనివాస్, రామచర్ల సిద్ధులు, కంతి బాలరాజు, ముద్దెపాక కృష్ణ, మురళి, రత్నాకర్, శేఖర్, అనీల్, చిరంజీవి, శ్రీకాంత్, రమేష్, కుమార్, లాజర్, కేశవులు గూడెం, శ్రీనివాసపురం, గుండ్లగూడెం, తదితరులు పాల్గొన్నారు




## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన




## విద్యార్థులున

*ఆలేరు డిసెంబర్ 5 ప్రభాతవార్త*

68వ పాఠశాల క్రీడల్లో భాగంగా ఇటీవల ఆలేరులో నిర్వహించినటువంటి ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 14 విభాగంలో ఆలయం మండలం శారజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అలకుంట్ల వైష్ణవి మొరిగాడి తీర్థ శ్రీ ,చెరుకూరి మహేందర్ గౌతమ్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాజు తెలిపారు .ఈనెల వనపర్తి లో జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్, పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, సంజీవరెడ్డి ,నసీరుద్దీన్, కృపాకర్, కాంతారావు, శ్రీనివాస్, సంగీత, దయాకర్ ,రామ్ చందర్ ,దివాకర్, ఎలేంద్ర, పాల్గొన్నారు

# అందే అఖిల్ కు సన్మానం

*...ఆలేరు డిసెంబర్ 5 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఆలేరు మండల తూర్పు గూడెం గ్రామానికి చెందిన అందె అఖిల్ యువజన కాంగ్రెస్ ఉపా ధ్యక్షులుగాఘనువిజయం సాధినంచడ ంతో హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కంతి నాగరాజు బంద్రు జాంగిర్ కర్రె అజయ్ పర్రె రమేష్ ఎర్రోజు రాజు పెండ్యాల నాగరాజ్ బోడ శ్రీకాంత్ మొగులయ్య తదితరులు పాల్గొన్నారు

# ధరణి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా చంద్రశేఖర్

*మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్5*



ధరణి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా మోటకొండూర్ ధరణి ఆపరేటర్ కే చంద్రశేఖర్ ఎన్నికైనట్లు రాష్ట్ర గౌరవ అదన్యక్షులు డాక్టర్ కొనగాల మహేష్, రాష్ట్ర అధ్యక్షులు చెనగాని పురుషోత్తం గౌడ్, రాష్ట్ర సెక్రెటరీ బాలనరసింహ ఒక ప్రకటన లో వెల్లడించారు ఈ చంద్రశేఖర్ మాటా ్లడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన సహ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు

# కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

*తుర్కపల్లి డిసెంబర్ 5 ప్రభాతవాం*

ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన 71 సీనియర్స్ మహిళల జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో తుర 1కపల్లి మండలం రాంపూర్ తండాలో ని మోడల్ స్కూల్ విద్యారున్థలు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపి కైనట్లు ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు. ఆకుల పూజ, ఎయ న్యాముల అంజలి ,గౌరబోనయిన ప్రవల్లిక నాయుడు ఎన్నికైనట్లు తెలిపారు. ఈనెల 7,8 ,9 ,10 తేదీల్లో హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా స్థాయి నుండి పాల్గొననున్నట్లు తెలిపారు. యాదాద్రి జిల్లా జట్టు క్యాప్టెన్ గా ఆకుల పూజ నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లె రమేష్ రెడ్డి ,ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు



# ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం పిరికిపంద చర్య

*రాజాపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలను, పార్టీ నాయకులను రాష్ట్ర ప్రభుత్వం కక్ష కట్టిందని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు ,జగదీశ్ రెడ్డి, కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టు ను ఖండించారు. ఈ సందర్భంగా తుంగ బాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగాన్ని రక్షించాలని దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని రాజ్యాంగాన్ని రక్షించాలని తిరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి ,హరీష్ రావు, కౌశిక్ రెడ్డిలను, పార్టీ నాయకులను కక్షపూరితంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ను అపహాస్యం చేస్తున్న రేవంత్ సర్కారుకు బిఆర్ఎస్ పార్టీ చేతిలో రానున్న రోజుల్లో గుణపాఠం తప్పదు అన్నారు. ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్న తమ నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన మాత్రాన భయపడేది ఏమీ లేదని అన్నారు.దాదాపు సంవత్సర కాలం పూర్తి కావొస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎటువంటి సమస్యలను పరిస్కారించ కుండా ఏమో సాధించాం అని సంబరాలు చేసుకుంటూకోవడం అనేది సిగ్గు మాలిన చర్య దీన్ని సభ్య సమాజం గమనిస్తుందన్నారు . రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంత సేపు ప్రజలను మభ్య పెట్టేటటువంటి కార్యక్రమలు చేస్తూ ప్రజలని డైవర్ట్ రాజకీయాల వైపు తీసుకు వెళ్ళేవిధంగా చేస్తూ ఉందని, అసమర్థత, చేతకాని, దదమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు. తక్షణమే ఎమ్మెల్యేలను, పార్టీ నాయకులనని విడుదల చేయలని చేయనిపక్షంలో రాష్ట్ర వ్యాపూతంగా ఆందోళన చేపడుతామని ఎక్కడికి అక్కడ మిమ్మల్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. .ఈ కార్యక్రమంలో బి. ఆర్. ఎస్. వి. జిల్లా కోర్డినేటర్ ఒగ్గు శివకుమార్, ప్రవీణ్ రెడ్డి, జక్కే నగేష్, మన్నే ప్రభాకర్, మున్నా, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టుటకు ప్రజలు ఉద్యమాలలో పాల్గొనాలి

*రాజపేట డిసెంబర్ 5 ప్రభాతవార్త*

పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించకుండా,అమర వీరుల ఆశయాలను సాధించకుండా ప్రజలకు విముక్తి లేదని సీపీఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ ల జిల్లా కార్యదర్శులు ఆర్.జనార్ధన్, మామిడాల బిక్ష పతి లు స్పష్టం చేశారు. గురువారం రఘునాథ పురం లో రైతాంగ ప్రతిఘటన పోరాట అమర యోధుడు కటకం అంజన్న 44 వ వర్ధంతి సభ సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శులు కొంగరి సాయిరాం, యెర్ర మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ముందుగా కటకం అంజన్న స్మారక స్థూపం వద్ద మామిడాల బిక్ష పతి జెండాను ఆవిష్కరించారు. కేంద్రంలో,రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీ జే పీ,కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను ఉద్యమాలను అణిచివేసే విధానాలను అమలు చేస్తున్నాయని,అందులో భాగంగానే కమ్యూనిస్టు విప్లవ కారులను,మావోయిస్టులను బూటకపు ఎన్ కౌంటర్ లలో నిర్దాక్షిణ్యంగా కాల్చిచంపుతున్నాయని అన్నారు. సీపీఐ (ఎం.ఎల్( న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శులు బేజాడి కుమార్, ఇక్కిరి సహదేవ్,ప్రజా సంఘాల నాయకులు మామిడాల సోమయ్య,ఆర్.సీత, కల్లెపు అడవయ్య, చిర బోయిన రాజయ్య, శ్రీకాంత్,గడ్డం నాగరాజు,మల్లయ్య, బాబు,గడ్డం యాదగిరి, శ్రీనివాస్,బరిగే రాములు, నర్సింహారెడ్డి, మామిడాల బాల మల్లేష్, సిద్దేశ్వర్, సిద్దులు, రాచకొండ ఉదయ్, కొమ్మిడి గోపాల్ రెడ్డి,గోవింద్ పరమేశ్, మామిడాల ప్రవీణ్, మామిడాల మహేష్, కోలా సోములు, వెంకటేష్, సుంచు రాములు, సుంచు ఆంజనేయులు, పుండరీకం, సిద్దులు, తదితరులు పాల్గొన్నారు



## మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పరీక్షలు

*తుర్కపల్లి ,డిసెంబర్ 5 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పరీక్షలను నిర్వహించారు. బుధవారం గ్రామ పాఠశాల స్థాయిలో నిర్వహించి విజేతలను గురువారం మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పరీక్షలను నిర్వహించారు .వాసాలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కాంతి శ్రీ, మనోజ్, మధుమిత, దత్తాయ పల్లి జెడ్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రూశాలి, కావ్య, తెలుగు మీడియంలో వాసాలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వైష్ణవి, లక్ష్మీ శ్రీ ,దత్తాయ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వైష్ణవి విజేతలుగా నిలిచారు. ఈనెల 11వ తేదీన జిల్లాస్థాయిలో జరిగే జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్ రావు, వెంకన్న, వేణు, శ్రీనివాస్ రెడ్డి , బికం ,మాధురి, మల్లేశం ,సి ఆర్ పి వీరస్వామి, విద్యార్థులు ,పాల్గొన్నారు

## విద్యార్థుల మేదస్సును పెంచడానికి పోటీ పరీక్షలు అవసరం

*మోటకొండూరు ప్రభాతవార్త డిసెంబర్ 5*

విద్యార్థుల మేధస్సు ను పెంచడానికి పోటీ పరీక్షలు బాగా ఉపయోగపడతాయని,విద్యార్థులకు గణిత నైపుణ్యాలను వెలికి తీయాల్సి న బాద్యత ఉపాద్యాయులదేని ఎం ఈ ఓ రఘురాంరెడ్డి తెలిపారు.ఆయన గురువారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంనడల స్థాయి గణిత ప్రతిభ పోటీల కార్యక్రమంలో పాల్గొని



# మేళ్లచెరువు మండలంలో 152 వార్డులు, 167 పోలింగ్ కేంద్రాలు

## - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు డిసెంబర్ 5 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన మండల స్థాయి గ్రామ పంచాయితీల కార్యదర్శుల సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ గ్రామ పంచాయితీల ఎన్నికల ఏర్పాట్ల కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని 16 గ్రామ పంచాయితీల్లో 152 వార్డులకు 167 పోలింగ్ కేం ద్రాలను ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలిపారు. మేళ్లచెరువులో 31 పోలింగ్ కేంద్రాలు, రామాపురంలో 14. రేవూరులో 12, కందిబండలో 12, వెల్లటూరులో 10, వేపలమాదారంలో 10, హేమ్లతండాలో 10, కప్పలకుంటతండాలో 10, యతిరాజపురంతండాలో 8, ఎర్రగట్టుతండాలో 8, వెంకటరామాపురంలో 8, రామాంజనేయతండాలో 8, నల్లబండగూడెంలో 8, జగ్గుతండాలో 8, మంగలికుంటతండా 6, దుబ్బతండాలో 4 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లుగా వివరించారు. సమగ్ర కుటుం బ సర్వే డాటా ఎంట్రీ కార్యక్రమాలు వెంటనే పూర్తి కావాలని



కోరారు. తదుపరి పలు గ్రామ పంచాయితీల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సమావేశంలో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు, బాణోతు సునీత, షేక్ రషీద్, బం డి రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్యామ్‌కుమార్, గోరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డి తోపాటు మండల పరిషత్ సిబ్బంది, గ్రామ పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## సిపిఐ నాయకులు బాల మల్లేష్, పోటు ప్రసాద్ ఆశయ సాధనకు కృషి చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 5 ప్రభాతవార్త



సిపిఐ నాయకులు దివంగత బాల మల్లేష్, పోటు ప్రసాద్‌ల ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం సిపిఐ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని, సిద్ధాంతా న్ని నమ్ముకొని పేద, బడుగు, కార్మిక వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన బాల మల్లేష్, పోటు ప్రసాద్‌లు అకాల మరణం చెందటం ఎంతో బాధాకరమన్నారు. ప్రతి కమ్యూనిస్ట్ వారు చూపిన బాటలో నడవాలని కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు కంభాల శ్రీనివాస్, జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, మండవ వెంకటేశ్వర్లు, అనసూర్యమ్మ, ఇందిరాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య,జడ వెంకన్న, జక్కుల రమేష్, చెనగాని సైదులు, మామిడి నర్సయ్య, కుడితోట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చేందుతాయి

మేళ్లచెరువు డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని వెల్లటూరు గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన కుక్కడపు మహేష్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారధ్యంలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని, ప్రజలందరికీ అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్నాయని అన్నారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి, పలు రాయితీల గురించి, అన్ని వృత్తుల ప్రజలకు, అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న ఉపయోగాల గురించి సుదీర్ఘంగా



వివరించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సర్పంచ్‌లుగా, ఎంపిటిసిలుగా అఖండ మెజార్టీతో గెలుపొందాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు అబ్బిరెడ్డి వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, దాసు, సైదులుగౌడ్, రౌతు శ్రీను, సైదులు, దాసు రామయ్య, పాపయ్య,ఈదయ్య, వీరస్వామితోపాటు పెద్ద సంఖ్యలో స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లు వెంకట నర్సింహారెడ్డి పోరాటాలు ఎనలేనివి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 5 ప్రభాతవార్త




మల్లు వెంకట నర్సింహారెడ్డి పీడిత తాడిత ప్రజల కోసం తెలంగాణ భూస్వాములకు, దొరలకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలు ఎనలేనివని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్‌లు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో దివంగత మల్లు వెంకట నర్సింహారెడ్డి 20వ వర్ధంతిని నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్ట్ ఉద్యమంలో రాజీలేని పోరాటాలు చేసిన నాయకుడు మల్లు వెంకట నర్సింహారెడ్డి అన్నారు. ఆయన ఆశయ సాధనకు సిపిఎం నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనర్సమ్మ, షేక్ ఖాసిం, మదూరి నర్సింహాచారి, చందాల భిక్షం, సిద్దెల వెంకటయ్య, నెట్టెం వెంకటేశ్వర్లు, పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, బండి గోపి, ఆవుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## 150 కేసులలో నిందితులకు 2 లక్షల 11 వేల జరిమానాలు

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త,

డిసెంబర్ 5 వివిధ నేరాలు, కేసులకు సంబంధించిన నిందితులు న్యాయమూర్తి ఎదుట తమ నేరాలను అంగీకరించడంతో 150 కేసులలో రూ 2లక్షల 11 వేలు జరిమానాలు విధిస్తూ స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ గురువారం తీర్పులు చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్డు ప్రమాదాలు, జూదం, వివిధ రకాల సంఘర్షణలకు పాల్పడిన నేరాలలో 150 కేసులలో నిందితులు జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ ఎదుట తమ నేరాలను అంగీకరించి క్షమించమని కోరడంతో న్యాయమూర్తి ఆ కేసులకు సంబంధించిన నిందితులకు 2 లక్షల 11 వేల రూపాయలు జరిమానాలు విధించారు. నిందితులు చెల్లించిన జరిమానా ద్వారా వచ్చిన పైకం మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని అట్టి తీర్పులలో న్యాయమూర్తి పేర్కొన్నారు.

## వేగంగా సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ

నేరేడుచర్ల, డిసెంబర్ 5 ప్రభాతవార్త



8 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే డేటా ఎంట్రీ నేరేడుచర్ల మండలం, మున్సిపాలిటీల లో వేగంగా కొన సాగుతున్నాయి. ఈనెల 4 వరకు నేరేడుచర్ల మున్సిపాలిటీలో 85.61 శాతం డాటా ఎంట్రీ పూర్తి కాగా మండలంలో 81.79శాతం సమగ్ర సర్వే డేటా ఎంట్రీ పూర్తి అయింది. మున్సిపాలిటీలోని 15 వార్డులో 5693 గృహాలకు గాను 4879 గృహాలసర్వే వివరాలను కంప్యూటరీకరణ చేశారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో 8853 కుటుంబాల సర్వే చేపట్టగా 7241 మంది సర్వే వివరాలను డేటా ఎంట్రీ పూర్తి చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని తాసీల్దార్ సురగిసైదులు, ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, ఎమ్‌ఓ సురేందర్ రెడ్డి. మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డిలు పర్యవేక్షిస్తున్నారు.

## ఇందిరమ్మ రాజ్యం పేరుతో ఎమర్జెన్సీ పాలన

నేరేడుచర్ల నవంబర్ 5 ప్రభాత వార్త



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని ఎమర్జెన్సీ పాలన తెచ్చిందని బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు ఆరోపించారు ఆయన గురువారం నేరేడుచర్లలోనిబిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి , మాజీ ఎంపీపీ చెన్నబోం ఐన సైదు ప్రభుత్వాన్నిప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు, ప్రజా ప్రతినిధులు పాడి కౌశిక్ రెడ్డి, హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి లను అరెస్టు చేయడం అమానుషమన్నారు, రాష్ట్రంలో నిర్బంధ పాలన కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు, ప్రజా పాలన పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు, రాష్ట్రంలో అక్రమ కేసులు బనాయించి విచారణ పేరుతో తరచూ బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను పోలీస్ స్టేషన్లకు పిలిపించుకుని వేధిస్తున్నారని ఆరోపించారు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు, అరెస్టులు కొనసాగితే ఉద్యమ కార్యాచరణ రూపొందించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు, రాష్ట్రంలో లక్షలాదిమందికి ఇంకా రైతు రుణమాఫీ కావలసి ఉండగా స్వయంగా ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు, ప్రభుత్వం గురుకుల పాఠశాలలను నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమావేశంలో బి ఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు పెద్ద సైదులు, నియోజకవర్గ నాయకులు రాపోల్ నవీన్, మండల ఎస్ టి సెల్ అధ్యక్షుడు శీను నాయక్ మాజీ సహకార సంఘం చైర్మన్ అనంత శ్రీనివాస్ గౌడ్, మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, బి ఆర్ఎస్ నాయకులు ఇంజమూరి రాములు, బొడ్డుపల్లి సుందరయ్య, హుస్సేన్ పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ నాయకులకు సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 5 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల ద్వారా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కుక్కడపు మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సు oకరి శ్రావణ్‌కుమార్, అసెంబ్లీ కార్యదర్శి పిల్లి శివశంకర్, పట్టణ యూత్ అధ్యక్షుడు రెడపంగు రాము, మఠంపల్లి, చింతలపాలెం, గరిడేపల్లి యూత్ అధ్యక్షులుమాలోతు ప్రేమ్‌కుమార్, కొడిమెల లక్ష్మయ్య, నకిరేకంటి సతీష్‌లను గురువారం



మున్సిపాల్టీ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, స్థానిక నాయకులు, కౌన్సిలర్లు పూల మాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని, స్థానిక ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సరిత వీరారెడ్డి, గంగరాజు, చంద్రశేఖర్, నాయకులు దగ్గుపాటి బాబూరావు, నం దిగామ శ్రీను, గొట్టెముక్కల రాములు, కస్తాల రవీందర్, పార సాయి, రమేష్, గౌతమ్, దశరథ్, కమలాకర్, వినోద్, అరుణ్ పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్న రేవంత్ పాలన

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్5, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను రాష్ట్ర ప్రజలకు వివరిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారని హుజూర్‌నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆరోపించారు. గురువారం అమరవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో చెప్పిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని చెప్పారు. రేవంత్ ప్రభుత్వ వైఫల్యాల పై ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి , పార్టీ నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు .రేవంత్ పరిపాలన తో తెలంగాణలో ఎమర్జెన్సీ కాలంనాటి రోజులు తలపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకులపై పెట్టిన దృష్టి ఇచ్చిన హామీలు అమలు చేయడంపై పెట్టాలని హితవుపలికారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ, మాజీ సర్పంచ్ లు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, రమ్య నాగరాజు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు ,మండల నాయకులు ఉస్తేల చిన్న లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యంగా వైద్య సేవలు అదించడం అభినందనీయం

### సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

*చౌటుప్పల్, డిసెంబర్ 5 (ప్రభాతవార్త*

సేవే లక్ష్యంగా పుట్టిన ఊరిలో ఓ వైద్యునిగా ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యంను అందించడం అభినందనీయమని చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని పంతంగి గ్రామంలో అదే గ్రామానికి చెందిన సహస్ర ఫౌండేషన్ చైర్మన్, తలెంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా॥చినుకని శివప్రసాద్ జన్మదినం సందర్భంగా గ్రామ ప్రజలకు మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా, వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వద్ద మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందిస్తూ ఇందుకు ముందుకు వచ్చిన శివప్రసాద్‌ను అభినందించారు. ఈ సందర్భంగా 300 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన



మందులను అందజేశారు. గత మూడేళ్ల నుంచి సామాజిక కార్యక్రమాలతో పాటు పేద ప్రజలకు సహాయం అందించాలన్న లక్ష్యంతో ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు డా॥చినుకని శివప్రసాద్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలను మండల వ్యాప్తంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్, కంటి వైద్య నిపుణులు పి.నాగరాణి, శ్రీనివాస్, డా॥మహేష్, ఆర్ఐ సుధాకర్‌రావు, మాజీ సర్పంచు బాతరాజు సత్యం, పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్, గ్రామస్తులు బాతరాజు ఆగయ్య, చినుకని మల్లేశం, యువరాజు, సంజీవ, వామనమూర్తి, సంజీవరెడ్డి, అశోక్, సైదులు, యువజన సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.




## యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్

*చౌటుప్పల్, డిసెంబర్ 5 (ప్రభాతవార్త*

యువజన కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ భారీ విజయాన్ని సాధించారు. జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన ఎన్నికల ఫలితాల్లో చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన మౌనిక గతంలో శక్తి సూపర్ షీ భువనగిరి పార్లమెంట్ కో-ఆర్డినేటర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. కాగా మౌనిక మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన సిఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జాతీయ మాజీ అధ్యక్షులు విఐ.శ్రీనివాస్, జాతీయ కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జీ సురభి దేవిదిలతో పాటు మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజుగౌడ్‌లకు ధన్యవాతాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిత్యం యువజన కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. కాగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మౌనికను శక్తి సూపర్ షీ నాయకులు గురువారం ఆమె నివాసంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బలిక విజయలక్ష్మీ, సుర్కంటి దివ్యరెడ్డి, అనూష, అమల, శ్వేత, రేణుక తదితరులున్నారు.



## భీమ్లాతండాలో వ్యక్తిహత్య

### భీమ్లా తండా స్టేజి సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి పరారీ.

*మఠంపల్లి డిసెంబర్ 05. (ప్రభాతవార్త:*

మండలంలోని భీమ్లా తండా కు చెందిన పానుగోతు పాఛా (32 ) అనే వ్యక్తిని భీమ్లా తండా స్టేజి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి పరారైన సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది సంఘట



నకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పాఛ వ్యక్తిగత పనుల నిమిత్తం మఠంపల్లి వెళ్లి తిరిగి వస్తుండగా భీమ్లా తండా స్టేజి వద్ద కాపు కాచి నిర్మానుష ప్రాంతంలోకి తీసుకుపోయి రాళ్లు బండ రాళ్లతోమోది హత్య చేశారని బంధువుల ఆరోపిస్తున్నారు హత్య విషయం తెలుసు కున్న హుజూర్నగర్ సీఐ జి చరమంద రాజు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు హత్య ఎవరు చేశారు ఏమైనా భూ తగాదాలు ఉన్నాయా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు మృతుడి భార్య గంగ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలున్నారు గ్రామానికి చెందిన వ్యక్తి హత్యకు గురయ్యాడని వార్త తండాలో తెలియడంతో ఒక్కసారిగా గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు ఇప్పటివరకు మన మధ్య తిరిగి ఇంతలోనే హత్యకు గురి కావడంతో బోరుణ విలపిస్తున్నారు హత్య చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని బాధితుడికి న్యాయం చేయాలని కోరుతున్నారు

### భూ రిజిస్ట్రేషన్ చేయడం లేదంటూ సంస్థాన్ తహశీల్దార్ కార్యాలయం ముందు వృద్ధ దంపతుల బైఠాయింపు

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 5 (ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండల తహశీల్దార్ కార్యాలయంలో భూ రిజిస్ట్రేషన్ చేయడం లేదంటూ కార్యాలయం ముందు వృద్ధ దంపతులు బైఠాయించి ఆందోళన చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. నారాయణపురంకు చెందిన జక్కిడి బాల్‌రెడ్డి తన పేరుపై ఉన్న సుమారు 40 ఎకరాల్లో 36 ఎకరాల భూమిని తన కుమారుడు జక్కిడి శ్రీనివాస్‌రెడ్డి, అతడి భార్య, కొడుకులకు రిజిస్ట్రేషన్ చేశారు. ఇటీవల తన కుమారుడు పట్టించుకోవడం లేదని తన పేరా ఉన్న మిగతా 4 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టారు. అందులో భాగంగా రిజిస్ట్రేషన్ కోసం బుధవారం స్లాట్ బుక్ చేసుకుని గురువారం 12 గంటలకు రిజిస్ట్రేషన్ కోసం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన వృద్ధ దంపతులకు చేదు అనుభవం ఎదురైంది. భూ రిజిస్ట్రేషన్ చేయకుండా తన కుమారుడు తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారని, దీంతో భూ రిజిస్ట్రేషన్ చేయనని తహశీల్దార్ తెలుపడంతో గత్యంతరం లేక వృద్ధ దంపతులు కార్యాలయం ముందు సుమారు మూడు గంటల పాటు బైఠాయించారు. తమ కుమారుడు, తహశీల్దార్‌లు ఇద్దరు కుమ్మక్కై తమను ఇబ్బందులకు గురి చేయ చూశారని ఆ వృద్ధ దంపతులు ఆరోపించారు. తమ పేర్లపై ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేయకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అప్పటికే వృద్ధ దంపతులు కార్యాలయం ముందు బైఠాయించి చేపట్టిన ఆందోళన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చర్యర్లు కొట్టడం.. సమస్య మరింత తీవ్రతకు దారి తీస్తుందని భావించిన తహశీల్దార్ చివరకు కార్యాలయం లోపలికి పిలుపించుకుని భూ రిజిస్ట్రేషన్ చేయడంతో కథ సుఖాంతమైంది.



## ఘనంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్యల వివాహ వార్షికోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, డిసెంబర్ 5 (ప్రభాతవార్త*

కెతెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతుల 27వ వివాహ వార్షికోత్స వం సందర్భంగా గురువారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాబా షరీఫ్, బొడిగె బాలక్రిష్ణగౌడ్, సీతారామచంద్ర స్వామి ఆలయ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, పట్టణ ప్రముఖులు సుర్వి నర్సింహాగౌడ్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, పస్తం గంగరాములు, ఆవుల ఏసు, నర్సింహ, ఖలీల్, కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, జాల వెంకటేశం, మహేష్ తదితరులున్నారు.



## బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 5 (ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం-వాణి దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహ, ఐతరాజు శ్రీనివాస్, కల్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉప్పాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోస్, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 5 (ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం తిగుళ్ల వీరస్వామి-బాలమని దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తుర్పాటి శంకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, దేప అనిల్, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుధీర్, బొడ్డు శ్రీను, కదారి నర్సింహ, కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహ, అనిల్‌కుమార్, తుర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్, స్వామిదాస్ తదితరులున్నారు.

## పంతంగిలో దివీస్ ఉచిత వైద్య శిబిరం

*చౌటుప్పల్, డిసెంబర్ 5 (ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్ అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని 233 మంది చిన్నారులకు దివీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో డా॥జయంత్ వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. దివీస్ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు బాతరాజు సత్యం, ప్రధానోపాధ్యాయులు బి.బాలరాజు, నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, దివీస్ అధికారులు బి.గోపి, వంశీకృష్ణ తదితరులున్నారు.



## గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కొండా సైదులు

గరిడేపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త



:జర్నలిస్ట్ హక్కుల పోరాటంతో పాటుగా ప్రజల సమస్యల పరిష్కారానికి గణనీయమైన కృషి చేస్తు.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా మా నూతన ప్రెస్ క్లబ్ నిలుస్తుందని... ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండ సైదులు, ప్రధాన కార్యదర్శి యల్లావుల వెంకటేష్ లు స్పష్టం చేశారు. గురువారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మాట్లాడుతు... గత కొన్ని సంవత్సరాలుగా గరిడేపల్లి ప్రెస్ క్లబ్ పనిచే స్తుందని, 5 సంవత్సరాలుగా క్లబ్ అధ్యక్షులు గా తనని ఎంపిక చేయడం పట్ల ఆయన మండల విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి పాటుపడటమే కాకుండ మండలంలో పనిచేస్తున్న విలేకరులందరి సమస్యలను పరిష్క రించే దిశగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. మండ లంలో ఎంతోకాలంగా పనిచేస్తున్న విలేకరులకు నేటికి ఇండ్లస్థలాలు కేటాయించలేదని రాష్ట్రంలో వచ్చిన కాంగ్రెస్ పాలనలోనైనా విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్లు ముచ్చర్ల గోపాలకృష్ణ, మేకపోతుల వెంకటేశ్వర్లు, కొలిపాక జగదీష్ తో పాటు పలువురు రిపోర్టర్లు పాల్గొన్నారు.

## అధికారుల ఆదేశాలు బేఖాతరు...

. రాజాపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లాలో ముఖ్యంగా ఆలేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపుల జోరు ఎక్సైజ్ సిబ్బంది ప్రోత్సా హంతో రోజురోజుకు పెరుగుతూ గ్రామాలలో ప్రశాంతి అపరిశుభ్రతకు కారణం అవుతున్నాయి. జిల్లా ఎక్సైజ్ అధికారుల ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తూ తామే ఒక కొత్త అనధికారిక చట్టం రూపొందించుకొని రాజ్యమేలుతున్నారు. మద్యం దుకాణాలు, పర్మిట్ రూములు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నప్పటికీ అన్నింటినీ స్వయంగా చూసి కనీసం కూడా చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయాన్ని పరిశీలిస్తుంటే కేవలం తమ అక్రమ సంపాదన కోసం నిబంధనలు పాతరేస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్క బెల్టు షాపు కూడా లేదని చెబుతున్న ఎక్సైజ్ అధికారుల కండ్ల ముందే గ్రామ గ్రామానికి బెల్టు షాపులకు హోల్ సెల్ గా మద్యం తరలుతోనే ఉంది. కొన్ని గ్రామాలలో ప్రత్యేకంగా బెల్ట్ షాపుల విక్రయం కోసం షెడ్లను ఏర్పాటు చేసి అధిక ధరకు మద్యం విక్రయిస్తున్నారు. గ్రామాలలో అనవసర గొడవలకు, మహిళల భద్రతకు బెల్ట్ షాపులు కారణమవుతున్నాయని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఒక్కచోట కూడా స్పందించలేదంటే పరిస్థితి పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది. తామే కొత్త చట్టాలను ఎక్సైజ్ శాఖ రూపొందించుకొని అక్రమార్జనకు అలవాటు పడి, ప్రజల మానప్రాణాలను విస్మరించారు. ఆయా గ్రామపంచాయతీలలో ఎక్కడ ఒకచోట నిత్యం బెల్ట్ షాపుల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రజలు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైన్స్ ల వద్ద మద్యం విక్రయాలు తక్కువగా జరుగుతూ కేవలం బెల్ట్ షాపులలోనే ఎక్కువ మద్యం విక్రయాలు జరగాలనే టార్గెట్ ను ఎక్సైజ్ అధికారులు పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. ఆర్థికంగా ఆరోగ్యపరంగా ప్రజలు ఇబ్బందులు పడినప్పటికీ అవేవీ ఎక్సైజ్ అధికారుల మనసును, ఉద్యోగ బాధ్యతను తాకడం లేదు. నామమాత్రపు సందర్శనలు చేస్తూ కఠినంగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు ఇతర జిల్లాలతో పోటీపడుతూ మండలాల మధ్య పోటీ పెడుతూ అధికమద్యం విక్రయాలకు మాత్రమే ప్రాధాన్యతిస్తున్నారు., ఆందోళన చేసేవరకు తమ విధానం మార్చుకోరా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆలేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఒక ఎక్సైజ్ పోలీసును అనధికారిగంగా నియమించుకొని అన్ని మద్యం షాపుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆరోపణలు ఉన్నాయి.

## నేటి నుండి సమ్మెకు నోటీసు అందజేత

రాజాపేట డిసెంబర్ 5 ప్రభాతవార్త

సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం శాంతియుత నిరసన దీక్ష, మూడు రోజుల నిరవధిక సమ్మె 6వ, తేదీ నుండి కొనసాగిస్తున్నట్లు ఒప్పంద ఉద్యోగులు గురువారం రాజపేట మండల విద్యాధికారి చంద రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ సమగ్ర శిక్షలో అంకితభావంతో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులైన తమకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, నిత్యం ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని అప్పటివరకు పే స్కేల్ చెల్లించాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 20 లక్షలు ఆరోగ్య బీమా 10 లక్షలు చెల్లించాలని, ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి బెన్ఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ విద్యాశాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలని, పి టి ఐ లకు 12 నెలల వేతనం ఇవ్వాలని, ఎస్ ఎస్ ఏ ఉద్యోగులందరికీ ఎంగేజ్ విధానాన్ని తొలగించాలని ఈ సందర్భంగా డిమాండ్లు తెలిపారు.

## నేలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం కట్టాలి.

చింతలపాలెం ( ప్రభాత వార్త) డిసెంబర్ 5:



నేలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం కట్టాలని హుజూర్ నగర్ ఏడిఏ రవి అన్నారు..గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రపంచ భూసార దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు..అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన సమావే శంలో ఆయన మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేయించుకోవడం వలన పంటలకు పెట్టుబడి తగ్గుతుందని, ఎక్కువ దిగుబడిని పొందవచ్చన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు అందజేస్తున్న సమాచారం, సలహాలను పాటించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందాలన్నారు. రైతులు భూసార పరీక్షలు చేయించడం ద్వారా ఎరువులను ఎంత మోతాదులో వాడుకోవాలో తెలుస్తుందని సూచన చేశారు.కార్యక్రమంలో ఏ.ఓ. శశాంక్, ఏఈఓ లు సంధ్య, భవాని, భవన్ రైతులు పాల్గొన్నారు..

## మహిళలపై పెరుగుతున్న హింసను అరికట్టాలి

గరిడేపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :



దేశంలో రోజురోజుకీ మహిళలపై పెరుగుతున్న హింసను అరికట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి కోరారు. మండల పరిధిలో కీత వారి గూడెంలో గురువారం జరిగిన మహిళ సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలపై ఇటీవల హింసలు విపరీతంగా పెరిగాయని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఆరోపించారు దేశంలో పెరుగుతున్న అత్యాచారాలు వికృత రూపం దాలుస్తున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇటీవల జరుగుతున్న సంఘటనలు చూస్తే మనం ఎంత ఘోరమైన పరిస్థితిలో ఉన్నాము అర్థం చేసుకోవచ్చు అన్నారు రోజురోజుకు ఎక్కడ చూసినా మహిళలపై అత్యాచారాలు గృహహింసలు జరుగుతున్నాయని అయినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటి మూలం లోకి వెళ్లి అరికట్టే బాధ్యత చేపట్టడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు మహిళలపై జరుగుతున్న నేరాలలో తెలంగాణ 9వ స్థానంలో ఉందని ప్రతి 26 నిమిషాలకు ఒక మహిళ వేధింపులకు గురవుతుందని ప్రతి 34 నిమిషాలకు ఒక మహిళ లైంగిక వేధింపులకు గురవుతుంటే వాటిపై నమోదైన కేసుల్లో కనీసం ఐదు శాతం కూడా శిక్షల వరకు వెళ్లడం లేదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా పాలకులు మహిళలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని అరికట్టేందుకు అవసరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఇందిరాల త్రివేణి భూతం సరిత, జుట్టు కొండ లక్ష్మమ్మ, ఆవుల సరోజన, నాగమణి, స్వాతి, ఉష, వీరమ్మ, వెంకమ్మ, సైదమ్మ, నాగమ్మ, అనూష, అరుణ, విజయ, ఉష, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అందించే భోజనం విషయం లో నాన్యత ప్రమణాలు పాటించాలి

: (ఎమ్ ఈ ఓ) వెంకటమ్మ :

మాడుగులపల్లి డిసెంబర్ 05 ప్రభాతవార్త



: మండల కేంద్రంలో ని, ఎమ్ ఆర్ సి భవనం లో, మాడుగులపల్లి కి, చెందిన హై స్కూల్, కస్తూర్బా బాలికల పాఠశాల ల, ప్రధానోపాధ్యాయుల తో, సమావేశం ఏర్పాటు చేసి, విద్యార్థులకు అందించే భోజనం విషయంలో, తగు జాగ్రత్త లు పాటించాలని , సుచి, శుభ్రత, నాన్యత విషయం లో తగు జాగ్రత్త లు పాటించాలని, పరిసరాలు, వంట పాత్రలు శుభ్రంగా ఉండేలా చూడాలని, మెను ప్రకారం విద్యార్థుల కు నాన్యమైన భోజనం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, స్పెషల్ ఆఫీసర్ లకు పలు సూచనలు చేసిన మాడుగులపల్లి ఎమ్ ఈ ఓ వెంకటమ్మ, కార్యక్రమం లో, కన్నెకల్ ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి, అగామోత్కూర్ ప్రధానోపాధ్యాయులు వినోద్, కల్వల పాలెం ప్రధానోపాధ్యాయులు అంకె పాక నాగయ్య, మొదలగు పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేణికుంట లో సాయం చేసిన మేమున్నాం ఫౌండేషన్

రాజాపేట డిసెంబర్ 5 ప్రభాతవార్త

రాజపేట మండలం రేణికుంట గ్రామంలో ఇటీవల మరణించిన బర్ల బాలనర్స్ కుటుంబాన్ని మేమున్నాం ఫౌండేషన్ సభ్యులు గురువారం పరామర్శించిన అనంతరం 13,500 రూ ఆర్థిక సహాయం చేయగా బేగంపేట గ్రామవాసి సామాజిక వేత్త జెల్ల పరమేష్ గౌడ్ పంపిన 50 కిలోల బియ్యం అందజేసి జెల్ల పరమేష్ కు కృతజ్ఞతలు చెప్పారు.

## చేనేత పద్మ సమైక్య జిల్లా అధ్యక్షుడిగా బొడ్డు గోవిందరావు నియామకం

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 5 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన బొడ్డు గోవిందరావుని చేనేత పద్మ సమైక్య జిల్లా అధ్యక్షుడిగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా రావె న్మోహన్‌రావు గురువారం ఆ దేశాలు జారీ చేసి నియామకం చేశారు. బొడ్డు గోవిందరావు చేనేత సంఘం, పద్మశాలీ సంఘంలలో వివిధ హోదాల్లో పని చేసి చేనేత పరిరక్షణతోపాటు పద్మశాలీ సంఘం అభివృద్ధికి కృషి చేయడం జరిగింది. నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా నియమించబడిన బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ చేనేత, పద్మశాలీ సమస్యలను ప రిష్క రించడానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు డిసెంబర్ 5 ప్రభాతవార్త

స్థానిక శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవం, హారతులు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సుదర్శనశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలు సాధించాలి

గరిడేపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :

భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం అసువులు బాసిన అమరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ అన్నారు మండల కేంద్రమైన ఎమ్మెస్ భవనంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు సీనియర్ కమ్యూనిస్టు నాయకులు స్వర్గీయ మల్లు వెంకట నరసింహారెడ్డి 20వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకుబ్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు కూడా వేద ప్రజలకు అండగా నిలిచిందని, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేసి ఉద్యమాల్లో పాల్గొని అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమానికి స్వర్గీయ మల్లు వెంకట నరసింహారెడ్డి ఊపిరై నిలిచారని అన్నారు. కేంద్ర రాష్ట్ర పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో పేద ప్రజల పక్షాన ఉండి పోరాటంలో మల్లు వెంకట నరసింహారెడ్డి ముందుండేవారిని తెలిపారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఎర్రజెండా నేడు ముందుకెళ్లాలని కోరారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేమ గాని వెంకటేశ్వర్లు ఖాదర్ రావులపెంట జానకమ్మ, వెంకటనారాయణ, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

గరిడేపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :

పేద కుటుంబాల లో అనారోగ్యం బారిన పడుతున్న బాధితులకు సీఎం సహాయ నిధి నుంచి ఆదుకోవడం పేదలకు వరంలా మారిందని మండల కాంగ్రెస్ నాయకులు చింతకాయల సైదులు తెలిపారు. కీత వారి గూడెం గ్రామానికి చెందిన సైదులు ఇటీవల అనారోగ్యానికి గురి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దీనిలో భాగంగా బాధితులు సైదులుకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన 21 వేలు రూపాయలు చెక్కును గురువారం అందజేశారు



# ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తితో నాజన్మ ధన్యమైంది
## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

*నార్కట్ పల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త :*
బ్రాహ్మణవెల్లంల ఉదయ సముద్రం ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి కావడంతో తన జన్మ ధన్యమైందని రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీజేపీ వాళ్ళు మాత్రం నవామి గంగ పేరుతో రూ.30వేల కోట్లతో గంగా నదిని శుద్ధి చేస్తే ఏం కాదు.. మేము మూసీ ప్రక్షాళన చేస్తామంటే అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణవెల్లంలలోని ఉదయ సముద్రం ప్రాజెక్టును ఈనెల 7న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రాజెక్టు ప్రారంభోత్సవం, హెలిప్యాడ్ ఏర్పాట్ల పనులను నకిరేకల్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్న ఉద్దేశంతో ప్రారంభించిన బ్రాహ్మణవెల్లంల ఉదయసముద్రం ఎత్తిపోతల ప్రాజెక్టును అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2008లో శంఖుస్థాపన చేశారని.. నాటికి 80శాతం పనులు పూర్తయినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుపై నిర్లక్ష్యం చేసిందని, మళ్లీ17 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ రాజ్యంలో ఉదయం సముద్రం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులను పూర్తి చేసుకున్నామని తెలిపారు. దీంతో నా చిరకాల స్వప్నం తీరిందని, అందుకు ఈప్రాంత రైతాంగం, ప్రజల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7తో ఏడాది పూర్తి చేసుకుంటున్న శుభసందర్భంగా సీఎం చేతుల మీదుగా ప్రాజెక్ట్ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈప్రాంత రైతాంగానికి ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందుతోందన్నారు. ప్రాజెక్ట్ ద్వారా వెళ్లే రైట్, లెఫ్ట్ కెనాల్ విస్తరణ పనులకు కూడా సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో ఇక్కడే సమీక్ష చేస్తారని ఆయన తెలిపారు. గతంలో నల్లగొండలోని పెండింగులో ఉన్న ప్రాజెక్టు పనులను కుర్చీ వేసుకొని పూర్తి చేస్తా అన్నాయన ఈ ప్రాజెక్ట్ పై పదేళ్లు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. జనవరిలో ఎస్ఎల్బీసీ పనులు ప్రారంభించి, త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. ఎస్ఎల్బీసీ పనులు త్వరగా పూర్తయితే ఎలాంటి ఖర్చు లేకుండా నీరు నేరుగా పానగల్లు చెరువుకు నీళ్ల వస్తాయని.. నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు లభిస్తుందని.. అందుకు సీఎం రేవంత్ రూ.1000 కోట్లు కేటాయించడం సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా రూ.10కోట్లతో ఎల్లారెడ్డిగూడెం వద్ద టూరిజం ద్వారా హరిత హోటల్ నిర్మించనున్నట్లు తెలిపారు. మండలానికి డిసెంబర్ 9 తర్వాత జూనియర్ కళాశాల మంజూరు చేస్తూ ఉత్తర్వులు రానున్నాయని వెల్లడించారు. బీజేపీ వాళ్లకు మూసీని బాగు చేయడం ఏమాత్రం ఇష్టం లేదని ఆరోపించారు. మూసీ ప్రక్షాళన కోసం 25 వేల కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచి దశలవారీగా మూసి ప్రక్షాళన చేపట్టనున్నామని తెలిపారు. మూసీ శుద్ధీకరణ చేయడం వల్ల నకిరేకల్, నల్లగొండ, మునుగోడు సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇరిగేషన్ సి ఈ అజయ్ కుమార్,నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డి,డి.ఎస్.పి శివరాం రెడ్డి, సీఐ నాగరాజు, ఈ ఈ గంధం శ్రీనివాసరెడ్డి,డి ఈ విటల్ , శ్రీనివాస్, నార్కట్పల్లి ఎమ్మార్వో వెంకటేశ్వరరావు,ఏ ఈ ఆంజనేయులు, ఆర్ ఐ తరుణ్, నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,వడ్డే భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య ,పాశం శ్రీనివాస్ రెడ్డి,కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నరేందర్ రెడ్డి,సట్టు సత్తయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలి ; జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి ,డిసెంబరు 5 ప్రభాతవార్త :*
రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉందని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం పగిడిపల్లి లోని పాత డిఆర్డిఓ కార్యాలయంలో ప్రజా పాలన విజయోత్సవాలలో నేడు జిల్లా సమైక్య





సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని , తద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రుణాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. జిల్లాలో 17 మండల సమైక్య ద్వారా జిల్లా సమైక్యను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు.బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని ఆర్థికంగా మహిళలు స్థిరపడుతున్నారని అన్నారు. బలోపేతం చేయడానికి మహిళలకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల స్కూల్ యూనిఫామ్ లు కుట్టించే బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను కూడా మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందన్నారు.మహిళలకు గృహ జ్యోతి,గృహలక్ష్మి, ఉచిత బస్సు సౌకర్యం, వంటి పథకాలను తీసుకు రావడం జరిగింది అన్నారు. జిల్లాలో ఐదు మహిళా శక్తి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మహిళ సంఘాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. మహిళా శక్తి ద్వారా జిల్లాలో కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ సీఈవో శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు రేణుక, డిపిఎంలు, ఏపీఎంలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మీడియా వారధిగా నిలవాలి

### శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి
### ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు గ్రాండ్ సక్సెస్
### భారీగా తరలి వచ్చిన జర్నలిస్టులు

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*
డిసెంబర్ 5 ప్రభుత్వానికి, ప్రజలకు మీడియా వారధిగా నిలవాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. సంచలనం కోసం అవాస్తవాలు ప్రచారం చేయడం ఇప్పుడు కొన్ని మీడియాలకు అలవాటుగా మారిందని, దానివల్ల మొత్తం మీడియా ఇమేజ్ కు భంగం వాటిల్లుతుందన్నారు. గురువారం నల్గొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల హెల్త్ క్యాంపును గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం వార్తలు, వృత్తే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు కూడా జర్నలిస్టులు చేపట్టడం అభినందనీయమన్నారు. కొత్తగా ఏర్పడిన నల్గొండ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఇటీవల వనభోజనాలు కూడా ఏర్పాటు చేసుకొని ఒకచోట కలవడం శుభ పరిణామం అని.. జర్నలిస్టులకు ఎల్లవేళలా తాను అండగా ఉంటానని సుఖేందర్ రెడ్డి తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమమే ధ్యేయంగా ప్రెస్ క్లబ్ పనిచేస్తుందని.. ఇందులో భాగంగానే ఇటీవల కార్తీక వనభోజనాలు, ఇవాళ మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. కోరిన వెంటనే మెడికల్ క్యాంపు నిర్వహణకు ముందుకు వచ్చిన యశోద హాస్పిటల్, తమ విజ్ఞప్తి మేరకు కార్యక్రమానికి హాజరైన శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి జర్నలిస్టు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాగా నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులు సుమారు 200 మంది తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు మెడికల్ క్యాంప్ కొనసాగింది. కార్యక్రమంలో భాగంగా యశోద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రఫుల్ కిల్లారు, శిల్పారెడ్డి, చేతన్ వీరమనేని, రాఘవేందర్ గౌడ్, కమల్ తేజ్, భాను తేజ, వినీత జర్నలిస్టులను వారి కుటుంబ సభ్యులకు మెడికల్ చెక్ అప్ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వైద్యులకు ప్రెస్ క్లబ్ కార్యవర్గం జ్ఞాపకాలు అందజేసి, ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వంగాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి, కార్యదర్శులు జూలకంటి అశోక్ రెడ్డి, మంజుల, ఉయ్యాల లింగయ్య, కార్యవర్గం కట్టా సుధాకర్, విజయ భాస్కర్, ఉపేందర్, సయ్యద్, రామకృష్ణ, జిల్లా యాదయ్య, అశ్వక్ అహ్మద్, మదనాచారి, జాకీర్ అలీ, బజరంగ్ ప్రసాద్, రవీందర్ రెడ్డి, భాస్కర్, మీసాల శ్రీనివాస్, కనకయ్య, ప్రేమ్, హరి ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు గణేష్, జనార్ధన్ రెడ్డి, ఫణీంద్ర, సత్యనారాయణ, శ్రీధర్, చాంద్, అతీక్ అహ్మద్, అంజయ్య, రాంప్రసాద్, రమేష్, కోటగిరి రామకృష్ణ, ముచ్చర్ల విజయ్, భవాని ప్రసాదు, కంది శ్రీను, కారింగుల శ్రీను, ఖలీం, కత్తుల హరీ, రవి, వెంకట్, బాలరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

### ...ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి పడావో,బేటి బచావో

*చండూరు,5డిసెంబర్,ప్రభాతవార్త:*
ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా గురువారం కెజిబివి పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి పడావో,బేటీ బచావో కార్యక్రమాన్ని గురువారం సిడిపివో లావణ్యకుమారి,ఏసిడిపి వెంకటమ్మ ,సూపర్వైజర్ సుజాత,ఐసిపిఎస్ సిబ్బంద రాము ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజా పాలన ,విజయోత్సవాల గురించి ,బాల్యవివాహాలు వాట వల్ల జరిగే ఇబ్బందులు,ఎదురయ్యే సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు.అదేవిదంగా ఆడపిల్లలు మంచిగా చదువుకొని వారి తల్లిదండ్రులకు , పాఠశాలకు గుర్తింపు తేవాలని కోరారు.విద్యార్థులు బాగా చదివితే ఉన్నత స్థాయిలో స్థిరపడి,ఉద్యోగాలు సాధించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో కెజిబివి ఎస్వో మంజుల,పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు అనంతుల సునీత,కేదారి,విజయనిర్మల ,రాపోలు సునీత, జగదీశ్వరి,పాల్గొన్నారు.



## 7 నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

**అడ్డగూడూరు, డిసెంబర్ 05 ప్రభాత వార్త:**
ఈనెల 7,8 నుంచి గ్రామస్థాయి 10,11, 12 తేదీల్లో మండల స్థాయి సీఎం కప్2024 కబడ్డీ, కోకో, వాలీబాల్ అథ్లెటిక్స్, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శంకరయ్య తెలిపారు. మండల పరిషత్



కార్యాలయంలో గురువారం క్రీడా పోటీల నిర్వాహణపై ఎంపీడీవో అధ్యక్షతన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. 15 నుంచి 36 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళలు, పురుషులు వేరువేరుగా ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని అన్నారు. క్రీడల్లో పాల్గొనందుకు ఆసక్తిగల క్రీడాకారులు 7తేదీలోపు ఆయ గ్రామపంచాయతీ కార్యదర్శిని సంప్రదించి cmcup2024.telangana.gov.inలో ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తాహాశీల్దార్ శేషగిరిరావు, ఎంపీవో ప్రేమలత, ఫిజికల్ డైరెక్టర్ నరేష్, ఉష, పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

## ప్రజాపాల అంటే ప్రశ్నించే గొంతు నొక్కడమేనా: జక్కి నగేష్

**బీబీనగర్ డిసెంబర్ 5, ప్రభాతవార్త:**
ప్రజా పాలన అంటే ప్రశ్నించే వాళ్ళ గొంతు నొక్కడమేనా అని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు జక్కి నగేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి లను అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో తెలంగాణను రావణ కాష్టం చేస్తున్న రేవంత్ రెడ్డి ఏడాది కాలం ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. బిఆర్ఎస్ నేతల ఇంటికి వెళ్లి అక్రమ అరెస్టు చేసి నిర్బంధాలతో పాలకొనసాగించాలనుకుంటే అది మీ భ్రమే అని అన్నారు. అక్రమ అరెస్టు చేయడం కాదు మీరు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బైరెడ్డి సందీప్ రెడ్డి

**అడ్డగూడూరు, డిసెంబర్ 05 ప్రభాత వార్త:**
అడ్డగూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా పట్టణ కేంద్రానికి చెందిన బైరెడ్డి సందీప్ రెడ్డి ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేయగా భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఫలితాలు వెలువడ్డాయి. సందీప్ రెడ్డి మొదటినుంచి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



## బీబీనగర్ లో పగిలిన గ్యాస్ పైప్ లైన్

**బీబీనగర్ డిసెంబర్ 5, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ కు మరమ్మతులు చేస్తుండగా మెగా గ్యాస్ పైప్ లైన్ పగిలింది. పగిలిన పైప్ ద్వారా గ్యాస్ లీక్ అవుతుండటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన మెగా గ్యాస్ సిబ్బంది గ్యాస్ సరఫరా నిలిపివేశారు. పైప్ లైన్ మరమ్మత్తు పనులు చేపట్టారు.




## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిత్తార్ల అనిల్ గౌడ్

**ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 05 ప్రభాత వార్త:**



మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన చిత్తర్ల అనిల్ గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బాషబోయిన నవీన్ , అంబటి రవి కిరణ్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనను యూత్ అధ్యక్ష పదవికి సహకరించిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ,మండల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులకు ,యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు

## మహిళా సంఘంలో వసూళ్ళ దందా

**నడికూడ,ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా మహిళలకు రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తుంటే గ్రామాల్లో మహిళా సంఘాల గ్రూపులకు ఇచ్చే రుణాలపై మహిళా గ్రామ సమాఖ్య వీవోఏలు కొందరు మహిళ సంఘం సభ్యుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్టుగా గ్రామాల్లోని మహిళల నుండి పలు ఆరోపణలు వినవస్తున్నాయి.గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం మహిళలకు తక్కువ వడ్డీకి బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుంది.ఈ రుణాలతో గ్రామాల్లో చిన్న చిన్న వ్యాపారాలతో మహిళలకు ఉపాది కలుగుతుంది.గ్రామాల్లో ఎక్కువగా నిరక్షరాస్య మహిళలు ఉండడంతో వీరిని ఆర్గనైజ్ చేయడానికి గ్రామాల్లో సంఘాల మీద వీవోఏలు ఉంటారు.మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించడంలో వీవోఏల పాత్ర కీలకంగా ఉంటుంది.వీరు సంఘం సభ్యులతో ప్రతీ నెల సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తారు.వీరు గ్రూపు సంఘం సభ్యులతో తీర్మాణం చేయించి బ్యాంకుల ద్వారా సంఘానికి రుణం ఇప్పించడం జరుగుతుంది.సంఘం సభ్యులు తిరిగి బ్యాంకుకు నెల వారిగా వాయిదాలు చెల్లిస్తారు.

నడికూడ మండల పరిదిలోని పలు గ్రామాల్లో గ్రామ సమాఖ్య వీవోఏలు సంఘం సభ్యులకు రుణం ఇప్పించి లక్షకు కొంత అని వసూలు చేస్తున్నారనే ఆరోపణలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి.పది లక్షల రూపాయల లోన్కు పది నుండి పదిహేను వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నట్టుగా తెలుస్తున్న సమాచారం.మహిళలను ఆర్థికంగా భలోపేతం చేయడం కోసం ప్రభుత్వమే రుణాలు ఇస్తుంటే వసూల్ల పేరుతో గ్రామాల్లోని వీవోఏలు డబ్బులు వసూలు చేస్తూ ప్రభుత్వ ఉద్దేశాన్ని నీరుగారుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి .అధికారులు, ప్రజాప్రతినిదులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మైత్రి ట్రాన్స్‌క్లినిక్‌ను వినియోగించుకోవాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**జనగామ, డిసెంబరు5 ప్రభాతవార్త :**
జిల్లాలో ఉన్న ట్రాన్స్‌జెండర్లు ఏమైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఉంటే మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ట్రాన్స్‌జెండర్‌ల కోసం తెలంగాణలోని అన్ని జిల్లాల్లో మైత్రి ట్రాన్స్ క్లినిక్‌లను ఈనెల 2వ తేదీన సీఎం ప్రారంభించారు. అందులో భాగంగా గురువారం వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ట్రాన్స్‌జెండర్లు ఏమైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఉంటే ఈ మైత్రి ట్రాన్స్‌క్లినిక్‌ను వినియోగించుకోవాలని కోరారు. ప్రతీ గురువారం ఈ క్లినిక్ నడుస్తుందని తెలిపారు. అదేవిధంగా ట్రాన్స్‌జెండర్లు గుర్తింపు ఐడీ కార్డులు లేనివారు దరఖాస్తు చేసుకొని పొందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డి.ఫ్లోరెన్స్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.రవీందర్, సీడీపీవో రమాదేవి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ చింతకింది రాజు, సదానందం, మైత్రి ట్రాన్స్ క్లినిక్ స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ రమేష్‌రెడ్డి, డా.అచ్యుత, ప్రశాంతి పాల్గొన్నారు.



## హోంగార్డ్ ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్**
నేడు హోమ్ గార్డ్ ల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వారికీ శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ. ప్రభుత్వాలు మారిన హోంగార్డు ల సమస్యలు సమస్యలు గానే ఉన్నాయని గత ప్రభుత్వం వారి సమస్యలను గాలికి వొదిలేసి, వారితో వెట్టి చాకిరీ చేయించుకుని వారి కనీస అవసరాలు కూడా పట్టించుకోలేదు.. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారిని పట్టించుకోవడం లేదని వారికీ పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికి హోమ్ గార్డ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, వారికీ ఆరోగ్య భద్రత కార్డులు ఇవ్వాలని, పోలీసులతో సమానంగా వారికీ మరణించిన అనంతరం కుటుంబానికి భద్రత కల్పించాలని, వారికీ రిటైర్మెంట్, సెలవుల విషయం లో మరియు చలీ చాలని వేతనాలతో కుటుంబం గడవలేని స్థితిలో హోమ్ గార్డ్ ల కుటుంబాలు ఉన్నావని రాబోయే బీజేపీ ప్రభుత్వం లో వీరి సమస్యలను మొదటి ప్రాధాన్యత గా వీరికి న్యాయం చేస్తుంది అని. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే హోమ్ గార్డ్ ల సమస్యలు పరిష్కరించాలని. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోమ్ గార్డ్ ల విషయం లో స్పందించడం లేదని డాక్టర్ వన్నాల వెంకట రమణ అన్నారు.



## మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష

**నడికూడ,ప్రభాతవార్త:**
తెలంగాణ గణిత ఫోరం నడికూడ మండల శాఖ ఆద్వర్యంలో నడికూడ జిల్లా పరిషత్ పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి గణిత పరిక్ష నిర్వహించినట్లు టిఎమ్ఎఫ్ నడికూడ మండల శాఖ అధ్యక్షులు మోడెం రాజేందర్‌బాబు,ప్రధానకార్యదర్శి బి.రజినికాంత్ తెలిపారు.దాదాపు 30 మంది విద్యార్థులు ఈ పరిక్షలో




పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా నడికూడ మండల విద్యాధికారి కె హన్మంతరావు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితంగా ఇష్టంగా నేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని,గణితాన్ని ప్రాథమిక స్థాయి నుండి నేర్చుకోవాలని తెలిపారు.

టిఎమ్ఎఫ్ నడికూడ మండల శాఖ రాజేందర్‌బాబు మాట్లాడుతూ అన్ని సబ్జెక్టుల కంటే గణితం విశిష్టమైనది గణితం బాగా వచ్చిన వారు జీవితంలో ఏదైనా సాదించవచ్చని తెలిపారు.ఈ ప్రతిభ పరిక్షలో మొదటి భహుమతి వరికోల్ పాఠశాల విద్యార్థి రాంచరణ్,రెండవ భహుమతి వరికోల్ పాఠశాల విద్యార్థి సాయితేజ.మూడవ భహుమతి నార్లాపూర్ పాఠశాల విద్యార్థి భరత్‌లకు ఎమ్ఈఓ చేతుల మీదులుగా ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,గణిత ఉపాధ్యాయులు కాళ్యాణి, రాజయ్య,బాలాజి,సునిల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తగిన మొక్కలను పెంచాలి

### హన్మకొండ డీఆర్‌డిఏ,పిడి శ్రీను

**నడికూడ,ప్రభాతవార్త:** మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో హన్మకొండ డీఆర్‌డిఏ,పిడి శ్రీను పర్యటించి గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న నర్సరీ పరిశీలించారు.రాబోయే కాలానికి తగిన మొక్కలను పెంచాలని సూచించారు.ఇందులో భాగంగా గ్రామంలోని పెరమాండ్ల రాజయ్య ఇంటి వద్ద పశువుల పాక నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ ఏపిఓ ఈసి పంచాయతీ కార్యదర్శి,టిఏలు,ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ నాయకులు పాల్గొన్నారు.

